నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

మంగళవారం

14.10.2025


# ఇప్పుడే పెళ్లిళ్ల సీజన్ అంతటా సందడే సందడి

**శుభముహూర్తాలు ఉండటంతో, వివాహసీజన్ అత్యుత్సాహోఆరంభం**

**బట్టల దుకాణాలు, బంగారు నగల షాపులు జనసంచారంతో కళకళ**

**కుటుంబాలు ఘనమైన వేడుకల కోసం ఏర్పాట్ల సన్నాహాలు**

చెన్నూరి అన్వేషి (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

అక్టోబర్,నవంబర్ నెలల్లోఅనేక శుభ వివాహ ముహూర్తాలు ఉండటంతో, వివాహ సీజన్ ఉత్సాహంగా ప్రారంభమైంది. షాపింగ్ మాల్స్, దుస్తుల దుకాణాలు, బంగారు నగల షాపులు జనసంచారంతో కళకళ లాడుతున్న నేపథ్యం. కుటుంబాలు ఘనమైన వేడుకల కోసం సన్నాహాలు ప్రారంభం.అక్టోబర్ 12 నుండి నవంబర్ 27 వరకు వరుసగా శుభవివాహ ముహూర్తాలు ఉన్నాయి. ఇప్పటికే వివాహాల హడావుడి మొదలైంది. ముఖ్యమైన ముహూర్తాలు అక్టోబర్ 24, 26, 29, 30, 31, అలాగే నవంబర్ 7, 8, 15, 22, 26, 27 తేదీల్లో ఉన్నాయి. దీంతో ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ సెంటర్లు, హోటళ్లు, వివాహ వేదికలకు ఫుల్ డిమాండ్ పెరిగింది.ఇప్పటికే అక్టోబర్ మొదటి వారంలోనే కొన్ని వివాహాలు జరిగిపోయాయి. రాబోయే తేదీలకు సంబంధించిన బుకింగ్స్ దాదాపుగా పూర్తి అయ్యాయి. నవంబర్ 27 తర్వాత ఫిబ్రవరి 14 వరకు శుభముహూర్తాలు ఉండవు.



# మూల మలుపుల వద్ద

**ముచ్చెమట్టలు అనే నీలగిరివార్త: దినపత్రిక శీర్షికకు స్పందించిన -గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు మరియు సిబ్బంది**

మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 13

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో మూల మలుపుల వద్ద ముచ్చెమటలు అనేశీర్షిక,నీలగిరివార్త:దినపత్రిక,కు, స్పందించిన కలకోవ గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు తన సిబ్బందితో రోడ్డుకు ఇరువైపులా కంపచట్లను తొలగించడం జరిగింది, మూలమలుపుల వద్ద వాహనదారులకు ఇబ్బందికరంగా ఉంది అని గతంలో ప్రమాదాలు చోటుచేసుకుని గాయాలపాలై ఉన్నారని గమనించి, వాహనదారులకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా తన సిబ్బందితో గత రెండు రోజులుగా రోడ్డు కిరువైపులా ప్రమాదం మూలమలుపులలో శుభ్రం చేయించడం జరిగిందని, అలాగే చెట్లను కూడా వాలి ఉన్న వాటిని నరికించడం,జరిగిందని ఈసందర్భంగావాహనదారులు జాగ్రత్తలు పాటిస్తూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని,ఈసందర్భంగా వారుసూచించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పనస ఆదినారాయణ, పేర్ల వీరబాబు, మునగలేటి రాములు, అక్కినపల్లి వీరబాబు, గద్దల శ్రీను, బెల్లంకొండ శివ కోటయ్య,తదితరులుపాల్గొన్నారు.




# గోపన్న ఆశయాలను ముందుకు తీసుకువెళదాం!మాగంటి సునీత

**జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో మాగంటి భార్య భావోద్వేగం!-తన భర్త చేసిన సేవల గురించి మాట్లాడుతూ బాధతో కన్నీళ్లు-రహమత్‌నగర్‌లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో ఎమోషన్!**

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణ జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత భావోద్వేగానికి గురయ్యారు. రహమత్‌నగర్‌లో ఎస్‌పీఆర్ హిల్స్ గ్రౌండ్ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎమోషన్ అయ్యారు.తన భర్త చేసిన సేవల గురించి మాట్లాడుతూ కన్నీళ్లు పెట్టుకున్నారు ఎప్పుడూ ప్రజల కోసమే ఆలోచించే వాళ్లను గుర్తు చేసుకున్నారు. ప్రజల తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు రాత్రిపగలు శ్రమించారని వివరించారు. కష్టకాలంలో తనకు తన కుటుంబానికి అండగా ఉన్న వాళ్లకు ఆమె ధన్యవాదాలు చెప్పారు. ఎప్పుడూ తమకు తోడుగా ఉంటారని ఆశిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు హరీష్‌రావు ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్, ప్రభుత్వ విధానాలను తప్పుపట్టారు. సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు హైడ్రా లాంటి వ్యవస్థను తీసుకొచ్చారని ఆరోపించారు. పెద్దలను పట్టించుకోకుండా కేవలం పేదల ఇళ్లు మాత్రే కూలుస్తున్నారని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటే హైడ్రాకు అడ్డుకట్ట పడుతుందని చెప్పుకొచ్చారు.





## ఎల్కతుర్తి మండల తహసీల్దార్ కార్యాలయంలో

# ప్రజల గోడు

**జూనియర్ అసిస్టెంట్ ఆగడాలను అడ్డుకునే వారెవరు-.ఫైల్ కోసం రోజూ తిరుగుతున్న బాధితులు -.మామూలు లేక ఫైల్ కనిపించదన్న ఆరోపణలు -.ఫైల్ దొరకట్లేదు అంటూ సిబ్బంది నిర్లక్ష్య వైఖరిపై ప్రజల్లో ఆగ్రహం**




ఎల్కతుర్తి అక్టోబర్ 13 (నీలగిరి వార్త ప్రతినిధి)

ఎల్కతుర్తి మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయంలో జరుగుతున్న అవ్యవస్థలు నిర్లక్ష్యం అవినీతి పట్ల ప్రజలు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వ కార్యాలయం ఇప్పుడు ప్రజలనే సమస్యలతో చుట్టేస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు తమ పనుల కోసం కార్యాలయానికి వెళ్లినప్పుడు అధికారులు ఫైల్ కాపీలు తీసుకురండి అని చెబుతున్నారు కానీ ఆ ఫైల్స్ గది (రికార్డ్స్ సెక్షన్)లో జూనియర్ అసిస్టెంట్ బాధితులను పలుమార్లు తిప్పుతున్నారు ఫైల్ స్థితి గురించి అడిగితే ఫైల్ దొరకట్లేదు ఇప్పుడు టైమ్ లేదు మీరు చూస్తున్నారుగా అని తప్పించుకుంటున్నారని ప్రజలు చెబుతున్నారు బాధితులు స్పష్టంగా చెబుతున్నారు మామూలు (డబ్బులు)ఇస్తేనే ఫైల్ దొరుకుతుంది లేకపోతే ఫైల్ కనిపించదు కొంతమంది ప్రజలు నెల రోజులుగా తిరిగినా పనులు జరగకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు రైతులు వృద్ధులు మహిళలు వితంతువులు రోజూ కార్యాలయానికి తిరుగుతూ విసిగిపోతున్నారు ప్రభుత్వ కార్యాలయం సేవా కేంద్రం కాదు మామూలు (డబ్బుల) కేంద్రంగా మారింది అంటూ స్థానికులు విమర్శిస్తున్నారు ఫైల్ కదలాలంటే డబ్బు కదలాలి అనే పరిస్థితి ఏర్పడిందని మండలానికి వచ్చిన ప్రజలు వాపోతున్నారు మరియు మండిపడుతున్నారు మాకు చాలా పని ఉంది అంటూ బాధితులను తిరస్కరిస్తున్నారని ఆరోపిస్తున్నారు పై అధికారులు వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు రికార్డ్స్ సెక్షన్ సిబ్బంది ప్రవర్తనపై ప్రత్యేక దర్యాప్తు చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ప్రజల సేవ కోసం ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు లంచ కేంద్రాలుగా మారకుండా పర్యవేక్షణ బలోపేతం చేయాలని ప్రజల గోడు స్పష్టంగా వినిపిస్తోంది మరియు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు మరి ఎల్కతుర్తి మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయంలో జరుగుతున్న అవకతవకలపై మరియు జూనియర్ అసిస్టెంట్ ఆగడాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా లేక బాధితుల గోడు మరల గాలిలో కలిసిపోతుందా వేచి చూడాల్సిఉంది






# ఇప్పటికిప్పుడుతెలంగాణలోఅసెంబ్లీఎన్నికలుజరిగితే ఫలితాలుఏమిటి?

**జూబ్లీహిల్స్,స్థానికసంస్థల ఎన్నికలతోవేడెక్కుతున్న రాజకీయాలు?**

**బీఆర్ఎస్ హామీలనిమించి ప్రకటనలవల్లమాత్రమే గ్రామాల్లోకాంగ్రెస్ జోరు?**

**పట్టణఅభివృద్ధికి బీఆర్ఎస్ చేసిన కృషితో ప్రత్యేక ప్రాధాన్యం?**

**ప్రజాభిప్రాయంమేరకేసీఆర్‌పాలనలా,రేవంత్ పాలనలో స్థిరత్వంలేకపోడం?**

**పట్టణగ్రామీణస్థాయిల్లోజికేసీఆర్ నాయకత్వంపైఒక నోస్టాల్జియా?**

**భారతరాష్ట్రసమితిపార్టీ సుమారు85 స్థానాలు గెలుచుకునేఅవకాశం?**








చెన్నూరి అన్వేషి(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణలో కాంగ్రెస్ పదేళ్ల తర్వాత అధికారంలోకివచ్చింది.అధికారంలోకి వచ్చి 22 నెలలు అయింది.ఐతే గత బీఆర్ఎస్ పాలనతో పోలిస్తే కాంగ్రెస్ పాలనలో కొత్తదనం కనిపించడం లేదు. హామీలు చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయి. పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి కూడా అధికార కాంగ్రెస్ భయపడుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి తరుణంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. సిట్టింగ్ సీటు నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ చూస్తోంది. గెలిచి కాంగ్రెస్‌పైవ్యతిరేకత లేదని నిరూపించుకోవాలని అధికార పార్టీ ప్రయత్నిస్తోంది. తమ ఖాతాలో వేసుకోవాలని కమలనాథులు పావులుకదుపుతున్నారు. ఈ క్రమం లోతెలంగాణ, ముఖ్యంగాజూబ్లీహిల్స్ ప్రజల నాడి భిన్నంగా ఉంది, జూబ్లీహిల్స్, స్థానికసం స్థలఎన్నికల తోవేడెక్కుతున్న రాజకీయాలు?జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారం నేపథ్యంలో రాష్ట్ర రాజకీయ పరిణామాలు మళ్లీ వేడెక్కుతున్న నేపథ్యంలో తాజా ప్రజాభిప్రాయం ప్రకారం తెలంగాణలో ఇప్పుడే ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ సుమారు 85 స్థానాలు గెలుచుకునే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.ఈ అంచనాలు ముఖ్యంగా పట్టణాల్లోనూ,గ్రామీణ ప్రాంతాల్లోనూ కన్పిస్తున్న మూడ్‌ను ప్రతిబింబిస్తున్నఅభివృద్ధి స్థాయిల్ని ప్రస్తుత ప్రభుత్వంఅందుకోలేక పోతున్నందువల్ల కానరాని అభివవృద్ధి జూబ్లీహిల్స్ వంటి ప్రాధాన్య ప్రాంతాల్లోని ఓటర్లు స్పష్టంగా చెబుతున్నది కేసీఆర్ పాలనలో కనిపించిన అభివృద్ధి స్థాయిలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు చేరుకోలేక పోతోందన్న అభిప్రాయాల్ని బలంగా పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు రోడ్ల విస్తరణ, కాలువ వ్యవస్థ, స్మార్ట్‌లైటింగ్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి పని దిశలో స్థానికంగా మాగంటి గోపీనాథ్ పేరు వినిపి స్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రద్ధ పెట్టక పోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్‌పై నిరుత్సాహం పేర్కొంటున్నారు.

## ప్రజాభిప్రాయంమేరకేసీఆర్‌పాలనలా,రేవంత్ పాలనలో స్థిరత్వంలేకపోడం?

ప్రణాళికా బద్ధతకు కేరాఫ్‌గా ఉండగా రేవంత్ వైఖరి ఎక్కువగా ప్రతిస్పందనాత్మకంగా, ప్రచారాధారితమైందని భావిస్తున్న నేపథ్యం.పథకాల నిరంతరత, బహుళ కార్యక్రమాల రూపకల్పన, శక్తివంతమైన బ్యూరోక్రసీ నియంత్రణ వంటి అంశాలలో కేసీఆర్ రికార్డు గుర్తు చేస్తున్నారు. కొత్త ప్రభుత్వంపై ఆశలు ఉన్నప్పటికీ నిర్ణయాలు ఆలస్యం అవుతున్నాయి అనే విమర్శలు వినిపిస్తున్నాయి.వాగ్దానాలు కంటే వాస్తవ పనులు ముఖ్య అన్న భావన రాజకీయ పరిశీలకుల్లో బలంగా వినిపిస్తోంది.

## బీఆర్ఎస్ హామీలనుమించి అమలుప్రకటనల్తోగ్రామాల్లో కాంగ్రెస్ జోరు?

2023లో కేసీఆర్ ఇచ్చిన హామీలను మించి అమలుచేస్తామని పార్టీ వర్గాలు ప్రకటించడం గ్రామీణ ప్రజల్లో విశ్వాసం కలిగించింది. రైతు బంధు, దళిత బంధు, మిషన్ భగీరథ వంటి కార్యక్రమాలు ఇంకా గుర్తుండే స్థాయిలో ఉన్నాయి. ఇక కాంగ్రెస్ 2023 ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పాలను మించి పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామీణ ఓటర్లు కాంగ్రెస్‌ను విశ్వసించారు. హైదరాబాద్‌లో "వాగ్దానాలు కంటే వాస్తవ పనులు ముఖ్య అన్న భావన బలంగా వినిపిస్తోంది.

## పట్టణఅభివృద్ధికిబీఆర్ఎస్ చేసినకృషితోప్రత్యేక ప్రాధాన్యం

జూబ్లీహిల్స్ అసెంబ్లీ కేంద్రం, పట్టణ అభివృద్ధికి బీఆర్ఎస్ చేసిన కృషితో ప్రత్యేక ప్రాధాన్యం పొందింది. మాగంటి గోపీనాథ్ రాజకీయ మైదానంలో పునరుద్ధరణకు ప్రజల విశ్వాసం ఒక బలమైన సంకేతమని స్థానిక విశ్లేషకులు గుర్తిస్తున్నారు. అదే సమయంలో, రేవంత్ రెడ్డి ప్రాధాన్యం గల నిర్ణయాలు హైదరాబాద్ మధ్యతరగతి వర్గంపై ప్రభావం చూపలేదని భావిస్తారు.

## పట్టణ,గ్రామీణస్థాయిల్లో కేసీఆర్ నాయకత్వంపై ఒక నోస్టాల్జియా?

ప్రస్తుత సామాజిక-రాజకీయ పరిస్థితులు చూస్తే, పట్టణ-గ్రామీణ రెండు స్థాయిల్లో కూడా కేసీఆర్ నాయకత్వంపై ఒక నోస్టాల్జియా కొనసాగుతున్నట్టు కనిపిస్తోంది. రాబోయే నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల అంచనాలను అనుసరించి పనిచేయగల సామర్థ్యం ఉంటేనే ఆ ప్రభావాన్ని తగ్గించగలదని నిపుణుల అంచనా!

# అమెరికాలో మరణించిన చంద్రశేఖర్ కుటుంబానికి మధుయాష్కి గౌడ్ పరామర్శ

- చంద్రశేఖర్ చిత్రపటానికి నివాళులర్పించిన మధుయాష్కి గౌడ్

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (అక్టోబర్13):**

అమెరికాలో ఓ దుండగుడి కాల్పుల్లో మరణించిన ఎల్బీనగర్ బి.ఎన్.రెడ్డి నగర్ చెందిన విద్యార్థి పోలే చంద్రశేఖర్ కుటుంబాన్ని సోమవారం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పరామర్శించారు. చంద్రశేఖర్ తల్లితోపాటు సోదరులను పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు.చంద్రశేఖర్ మృతి చెందిన ఘటన తెలియగానే అమెరికాలోనే ఉన్న మధు యాష్కి కి విషయం తెలియగానే.. కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడారు. మృతదేహాన్ని తొందరగా ఇండియాకు తీసుకువచ్చేలా ప్రయత్నించాలని కుటుంబ సభ్యులు కోరారు. వెంటనే స్పందించిన ఆయన అక్కడి తెలుగు సంఘాల తో పాటు ఇండియన్ కాన్సులేట్ అధికారులను సంప్రదించి.. మృతదేహాన్ని త్వరగా ఇండియాకు పంపించేలా తగిన కృషి చేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థి చంద్రశేఖర్ మృతి చెందడం కుటుంబ సభ్యులందరికీ జీర్ణించుకోలేని విషయం అన్నారు. అమెరికాలో గన్ కల్చర్ ఈ మధ్యకాలంలో మరింత పెరిగిందన్నారు. పెట్రోల్ బంకులో కాల్పుల ఘటనకు సంబంధించి సీసీ కెమెరా రికార్డులను ఇప్పించేలా చూడాలని కుటుంబ సభ్యులు కోరారు. కాగా ఘటన జరిగిన పెట్రోల్ బంకులో ముందస్తుగా చంద్రశేఖర్ తో దుండగుడి తో ఎలాంటి పెనుగులాట కానీ, వాదన కానీ జరగలేదు అని.. నేరుగా వచ్చి కాల్పులు జరిపాడని తెలిసిందన్నారు. చంద్రశేఖర్ మృతి కుటుంబానికి భరించలేని దుఃఖాన్ని



మిగిల్చిందని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకూ తన సానుభూతిని తెలిపారు. చంద్రశేఖర్ కుటుంబానికి తాము అండగా ఉంటామని, ప్రభుత్వం తరఫున తగిన సహకారం అందించేలా చూస్తామన్నారు.కార్యక్రమం లో కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, నాయకులు పర్వతి గణేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వినయ్ పటేల్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, దేరంగుల కృష్ణ, రమేష్ నాయక్, అంతటి శ్రీనివాస్, రేణు గౌడ్, కొండోజు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, అనసూయ, భాను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి వైన్స్ లో చోరీ

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని త్రిశూల్ వైన్స్ నడిపే మహేందర్ గౌడ్ ఈనెల తేదీ 12వ తారీకు నాడు రోజు మాదిరిగానే ఉదయం వైన్స్ షాప్ తీసి రాత్రి షాపును మూసివేసి ఇంటికి వెళ్ళినాడు తిరిగి ఉదయం షాప్ తీసి చూడగా షాపు నందు వస్తువులు చిందరవందరగా పడి ఉండి షాప్ లోనే క్యాష్ కౌంటర్లో లోని డబ్బులు సుమారు 15 వేల నగదు దొంగిలించబడి ఉన్నాయని మహేందర్ గౌడ్ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపినారు.



# హరి పచౌరిని సన్మానించిన సలేంద్ర సత్యనారాయణ..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పచౌరి, ఏరియాలోని యూనియన్ నాయకులు సలేంద్ర సత్యనారాయణ, సివి రమణ, అధికారులు పాల్గొన్నారు. నూతన పెన్షన్ స్కీం, ప్రావిడెంట్ ఫండ్, సీ.ఎం.పి.ఎఫ్ (భవిష్య నిధి), తదితర అంశాల పై చర్చించారు. సీ.ఎం.పీ.ఎఫ్ అధికారులు రివైజ్డ్ పి.పి.ఓ (పెన్షన్ పేమెంట్ ఆర్డర్) పత్రాలను సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి పర్సనల్ మేనేజర్ ఆసిఫ్, కే. గోవర్ధన్, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, యూనియన్ నాయకులు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాపోలు లింగస్వామి నియామకంలిలి

- సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తామని వ్యాఖ్యిలి

**ఎల్ బీ నగర్, నీలగిరి వార్త అక్టోబర్ 13:**



ఆర్టీఐ (సమాచార హక్కు) చట్టంపై అవగాహన పెంచేందుకు పని చేస్తున్న 'ఆర్టీఐ రక్షక్' సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాపోలు లింగస్వామిని నియమించినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగస్వామి చట్టంపై మంచి అవగాహన కలిగిన వ్యక్తి. రాష్ట్రవ్యాప్తంగా కమిటీల ఏర్పాటు, సభ్యుల సమన్వయ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తారని విశ్వాసం ఉందని తెలిపారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాపోలు లింగస్వామి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ 2005లో అమలులోకి వచ్చిన ఆర్టీఐ చట్టం, పారదర్శక పాలనకు పునాది. అయితే చాలచోట్ల అధికారులు ఈ చట్టాన్ని పక్కాగా అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. సమాచారాన్ని ఇవ్వడంలో ఆలస్యం, తప్పుడు కారణాలతో తిరస్కరణలు వస్తున్నాయి. ఇది ప్రజలలో నిస్పృహ కలిగిస్తోందన్నారు.ప్రజలందరికీ చట్టంపై సరైన అవగాహన కలిగేలా సంస్థ తరఫున కార్యకర్తలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేపడతాం. ప్రజలు తమ హక్కులపై ప్రశ్నించాలి. అధికార వ్యవస్థపై భయపడకుండా సమాచారం అడిగే స్థితికి రావాలని కోరారు. అలాగే నా నియామకానికి సహకరించిన ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్,ఆర్టీఐ రక్షక్ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

# రాజన్న ఆలయంలో నే దర్శనం అర్జిత సేవలను కొనసాగింపు

అభివృద్ధి పనులు పూర్తయ్యే వరకు ఎల్ఈడి స్క్రీన్ తాత్కాలిక ఏర్పాట్ల ద్వారా

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**


PRESS NOTE

As part of the ongoing Vemulawada temple development plan and keeping the sentiment of the devotees, including valuable suggestions received from archakas and veda pandits it has been decided to facilitate darshan of Sri Raja Rajeshwara Swamy in the temple through LED screen and make shift arrangements till the completion of developmental works. The Endowments Department will also facilitate Arjitha Sevas here for devotees.

This arrangement will continue for the convenience of devotees until the main temple construction is completed & will ensure that Sammakka Saralamma Jathara devotees are given darshan of Sri Raja Rajeshwara Swamy before/after visiting Medaram Jathara in January-2026.

ప్రస్తుతం జరుగుతున్న వేములవాడ ఆలయ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా, అర్చకులు మరియు వేద పండితుల నుండి వచ్చిన విలువైన సూచనలతో , భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని, అభివృద్ధి పనులు పూర్తయ్యే వరకు LED స్క్రీన్ మరియు తాత్కాలిక ఏర్పాట్లు ద్వారా ఆలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం కల్పించాలని మరియు సేవలు నిర్ణయించారు. దేవాదాయ శాఖ భక్తుల కోసం ఇక్కడ అర్జిత సేవలను కూడా అందిస్తుంది.

జనవరి-2026లో మేడారం జాతరను సందర్శించే ముందు/తర్వాత సమ్మక్క సారలమ్మ జాతర భక్తులకు శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం కల్పించేలా ప్రధాన ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు భక్తుల సౌలభ్యం కోసం ఈ ఏర్పాట్లు కొనసాగుతాయి.

వేములవాడ ఆలయ ప్రస్తుతం జరుగుతున్న ఆలయ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా, అర్చకులు వేద పండితుల నుండి వచ్చిన విలువైన సూచనలతో భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు పూర్తయ్యే వరకు ఎల్ఈడి స్క్రీన్ మరియు తాత్కాలిక ఏర్పాట్లు ద్వారా ఆలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం కల్పించాలని సేవలు నిర్ణయించారు. దేవాదాయ శాఖ భక్తుల కోసం ఇక్కడ అర్జిత సేవలను కూడా అందిస్తుంది జనవరి-2026లో మేడారం జాతరను సందర్శించే ముందు తర్వాత సమ్మక్క సారలమ్మ జాతర భక్తులకు శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం కల్పించేలా ప్రధాన ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు భక్తుల సౌలభ్యం కోసం ఈ ఏర్పాట్లు కొనసాగుతాయి ప్రెస్ నోట్ ద్వారా తెలిపారు.

# గవాయిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

సుప్రీంకోర్టు న్యాయవాది గవాయిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఇది రాజ్యాంగం పై దాడి అని మాదిగ ఉద్యోగుల సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్త శ్రీనివాసరావు అన్నారు. చిడికాడ మండలం జైతవరం మహాజన సోషలిస్ట్ పార్టీ మండల నాయకులు మారడబుడి నాగరాజు ఆధ్వర్యంలో,గ్రామంలో, సోమవారం నాడు ఎమ్మార్పీస్ కార్యకర్తలు నిరసన తెలియజేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయినప్పటికీ ఆయన మీద దాడి జరగడం దళితులైనప్పటికీ ఆయనపై సు విసరడం కూడా దేశద్రోహం కింద కేసు కట్టాలని డిమాండ్ చేశారు. చిన్న చూపు తగ్గడం సరికాదన్నారు ఇలాంటివి అమరావతి కాకుండా చూడాలి అన్నారు. మహాజన సోషలిస్ట్ పార్టీ నియోజకవర్గ నాయకులు, చెవేటి వెంకట్రావు, మండల అధ్యక్షులు రావాడ దేవునడు బాబు, కంటిపా మంగయ్య, ఈశ్వరరావు, కంటిపాము పెద్ద సంతోష్, ఆర్, రాము చిన్న రాము,ఎం. రామకృష్ణ పాల్గొన్నారు.



# కందిరీగల దాడిలో గిరి మహిళ మృతి

**అనంతగిరి/చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

కందిరీగల దాడిలో ఓ గిరిజన మహిళ మృతి చెందింది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాఅనంతగిరిమండలంలోని కోనాపురం పంచాయతీ పరిధిలోని కరాయిగూడ గ్రామానికి చెందిన కిల్లో ప్రసాద్ కుమార్తె ఆదివారం ఆవులు మేపేందుకు 6 గురీ తో కలిసి సమీప కొండకు తీసుకువెళ్లారు. సాయంత్రం సుమారు మూడు గంటల సమయంలోకందిరీగల గుంపు దాడికి గురైంది. ఈ దాడిలో ప్రసాద్ కుమార్తె కిల్లో శాంతి (20)ఒంటి నిండా గాయాలుకావడంతో అరకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచింది.



# నకిలీ మద్యం పై వైసీపీ నిరసన

**మాడుగుల/చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్రంలో నకిలీ మద్యం ఏరులై పారుతున్న అధికారులు స్పందించడం లేదని వైసీపీ శ్రేణులు నిరసన చేపట్టారు. మాడుగుల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్యమంత్రి భూడి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన సుమారు 200 మంది వైసీపీ శ్రేణులు సోమవారం మాడుగుల ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి సిఐ ఎల్ ఉపేంద్ర కు వినతి పత్రం అందించారు. నారా కల్తీ మద్యం రాష్ట్రంలో ఏరులై పారుతుందని తక్షణమే వాటిని అరికట్టి బెల్ట్ షాపులను నిరోధించి నాణ్యమైన మద్యం విక్రయించుచల చర్యలు తీసుకోవాలని లేకుంటే రాష్ట్రమంతా ఆందోళన చేయక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. బెల్ట్ షాపులు ఉండవని, బెల్ట్ షాపులు పెడితే చర్యలు తీసుకుంటామని చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు లైసెన్స్ షాపులు వారు గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి విక్రయిస్తున్న చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం అంతచికడం లేదన్నారు. చెప్పేవి శ్రీరంగనీతులు దూరేవి దొమ్మర గుడిసెలు అన్న సామెతకు అద్దం పట్టే విధంగా కూటమి ప్రభుత్వం తీరు ఉందన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో మంచినీళ్లు బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంలో ఆంతర్యం అంతుచిక్కడం లేదన్నారు. అధికారులు తక్షణమే స్పందించి వీటిపై చర్య తీసుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఏ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల చీడికాడ కోటపాడు దేవరపల్లి వైసిపి నేతలతో పాటు మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఈర్లే అనురాధ, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీ.సీ సంఘం నాయకుల రాస్తారోకో..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిళ్ళ శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు ముడారపు శేఖర్ నేతృత్వంలో సోమవారం సాయిబాబా ఆలయం ఎదుట రహదారి పై బైఠాయించి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో తాము నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొండిళ్ళ శ్రీనివాస్, ముడారపు శేఖర్ లు మాట్లాడుతు చేతి వృత్తులు, సామాజిక అవసరాలను తీర్చుతు ఉత్పత్తి, ఉత్పాదక కులాలుగా ఉన్న బీసీలను ఎన్నో ఏళ్లుగా బీసీల హక్కులను అణచివేస్తున్నారు అని అన్నారు. ఇప్పటికైనా అగ్రవర్ణాల కుట్రలు మానుకుని బీసీల హక్కుల కోసం పోరాడుతున్న వారికి మద్దతు ఇవ్వాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా విద్య, ఉద్యోగ, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు పొందినప్పుడే బీ.సీ రాజ్యాధికారం సాధ్యమవుతుందని ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని కోరారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీ.సీ హక్కుల కోసం ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని, బీసీ హక్కుల కోసం అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు తడిగొప్పుల రవిరాజా, మడ్డి వేణుగోపాల్ గౌడ్, మహారాజుల సంపత్, ఎండి కలీం, శంకర్, జమల్పూరి సత్యనారాయణ, యోగానంద రావు, యూత్ నాయకులు అరకటి రవీందర్, ముష్కే అఖిల్, శ్రావణ్ కుమార్, చీర్ల రాజు, ఎండి వసీం, పున్నం రాజు, ఓమేశ్వర్, కళ్యాణ్, నవీన్, నెల్లి వీరయ్య, బల్ల శంకర్, రమేష్, దయ్యాల సదయ్య, జక్కుల రాజం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో ముందుకు సాగుతాం

- ఏఐసీసీ పరిశీలకుడు రాజ్?పాల్? కరోరా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సమన్వయంతో ముందకెళ్తూ కామారెడ్డి డీసీసీ అధ్యక్షుడి ఎంపిక నిర్వహిస్తామని ఏఐసీసీ పరిశీలకుడు రాజ్?పాల్? కరోరా పేర్కొన్నారు. కామారెడ్డి పట్టణంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. డీసీసీ అధ్యక్షుడి నియామకంలో అందరి సమన్వయంతోనే ముందుకు సాగుతామని ఏఐసీసీ పరిశీలకులు రాజ్?పాల్ కరోరా తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం డీసీసీ అధ్యక్షుడి నియామకంపై ఎంపీ, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకుల అభిప్రాయాలను సేకరించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పార్టీలో పాత, కొత్త తేడా లేకుండా అందరిని కలుపుకుని ముందుకు వెళ్తామన్నారు. డీసీసీ అధ్యక్షుడి నియామకంలో కార్యకర్తల అభిప్రాయమే ఫైనల్ అని తేల్చి చెప్పారు. వారి నిర్ణయం మేరకే అధ్యక్షుడి నియామకం ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీలో ఏమైనా లోపాలుంటే హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు.డీసీసీ అధ్యక్షుడి కోసం దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను పరిశీలనకు పంపిస్తామని పేర్కొన్నారు. అధ్యక్షుడి నియామకంలో రికమండేషన్లు ఉండవని స్పష్టం చేశారు. 55ఏళ్ల లోపు వారికి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. పరిశీలకుల పర్యటన తర్వాత నియామకాలు ఖరారు చేసేందుకు రాష్ట్ర నాయకత్వానికి నివేదిక అందజేస్తామన్నారు.రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమ్మిళిత పాలన పట్ల కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు కట్టుబడి ఉందన్నారు. ఈ ఎన్నిక పార్టీ బలోపేతానికి కృషి చేస్తుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో జహీరాబాద్ ఎంపీ సురేశ్? షెట్కార్, డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఇలియాజ్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# జవహర్ నగర్ డంప్‌యార్డ్ బాధితుల ఆందోళన: పిసిబి ఆఫీసు ముందు భారీ కంప్లైంట్ల వర్షం

**మల్కాజ్గిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 13**

జవహర్ నగర్ డంప్‌యార్డ్ పరిసరాల్లోని కాలనీల నివాసులు తమ ఆరోగ్యం, పర్యావరణ సమస్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (టీఎస్‌పీసీబీ) సనత్‌నగర్ ఆఫీసు ముందు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మెంబర్ సెక్రటరీ గోగుల రవి (ఐఏఎస్)కు అధిక సంఖ్యలో కంప్లైంట్ లెటర్లను సమర్పించారు. అదే సమయంలో, ఈ లెటర్ల కాపీలు బేగంపేట్ జోనల్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్‌కు కూడా అందజేశారు.సందీప్ నవోదయ వెల్ఫేర్ సొసైటీ మరియు జీరోమ్ రెమండ్స్ ఎమ్మెల్యే కాలనీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డంప్‌యార్డ్ వల్ల ఏర్పడుతున్న తీవ్రమైన పర్యావరణ కాలుష్యం, దుర్వాసనలు, వ్యర్థాల నిర్వహణలో లోపాలు వంటి సమస్యలను ఈ కంప్లైంట్లు ప్రధానంగా హైలైట్ చేశాయి. బాధితులు అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ప్రధాన డిమాండ్లు:**

వ్యర్థాల విభజన: సమర్థవంతమైన వ్యర్థాల విభజన విధానాలు అమలు చేయాలి. ల్యాండ్‌ఫిల్ స్థిరీకరణ: డంప్‌యార్డ్‌ను స్థిరీకరించి, కాలుష్యాన్ని అరికట్టాలి.రిలోకేషన్ ప్లాన్:అవసరమైతే కాలనీలను రీలోకేట్ చేసే ప్రణాళికలు రూపొందించాలి.నివాసులు మాట్లాడుతూ, "డంప్‌యార్డ్ వల్ల మా ఆరోగ్యం దెబ్బతింటోంది. శ్వాసకోశ వ్యాధులు, చర్మ సమస్యలు పెరిగిపోతున్నాయి. అధికారులు వెంటనే స్పందించి, ప్రజా ఆరోగ్యం మరియు పర్యావరణాన్ని రక్షించాలి" అని ఆవేదన వ్యక్తం చేశారు.టీఎస్‌పీసీబీ అధికారులు ఈ కంప్లైంట్లపై త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే, ఈ సమస్య దీర్ఘకాలికంగా ఉన్నందున, ప్రభుత్వం నుంచి సమగ్ర పరిష్కారం కోసం ఒత్తిడి పెరుగుతోంది.



# ప్రజావాణిలో వచ్చిన 56 ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి లో 56 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్,ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా ఎప్పటికప్పుడున జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యాలయన్నీ ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన

## - కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని దేవేందర్ నగర్ మైనారిటీ నాయకులూ అఫ్జల్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయన్నీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం నిర్వహించిన సంతకాల సేకరణలో కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడటం, ఎన్నికల పారదర్శకతను స్థాపించటం కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. "ప్రతి ఓటు పవిత్రం ౦ ప్రతిస్వి ఓటరుని హక్కు రక్షించటం మన బాధ్యత" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవు కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గొంగుల అంజలి యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, అలేటి శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ రావు ,అజయ్, షఫీ, గఫ్ఫార్, రెహానా బేగమ్, కౌసల్య, అజామ్, జమీర్, మహేష్, కాజా, రవి చారి, మరియు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రజాసౌమ్య దేశంలో ఓటు హక్కు బలమైన శక్తి..

## - బీజేపీ ఓటు చోరి పై ప్రతి గడపకు ప్రచారం...

## - మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటు చోరి సంతక ప్రచార సమావేశంలో నియోజకవర్గం ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం సత్యగౌరి కన్వెన్షన్ లో నిర్వహించిన ఓటు చోరి సంతకం ప్రచార సమావేశంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా హాజరై నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు ఓటు చోరి పై అవగాహన కల్పించారు..అనంతరం సంతకాల సేకరణ లో భాగంగా కూన శ్రీశైలం గౌడ్ తో పాటు నియోజకవర్గం ప్రజలు,నాయకులు, కార్యకర్తలు సంతకాలు చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజాసౌమ్యాన్ని ఖుని చేసేందుకు ప్రయత్నిస్తున్న బిజెపి ప్రభుత్వన్ని మన ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ అడ్డుకుంటున్నారు కాబట్టి వారికి అండగా మనం అందరం ఉండాలని కోరారు.ప్రజాసౌమ్య దేశంలో ఓటు హక్కు బలమైన శక్తి.. ఆ శక్తిని అంతం చెయ్యడం ఎవ్వరి తరం కాదని తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ దృఢసంకల్పంతో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకాతవకలు జరగకుండా ఉండేదుకు దేశం నలుమూలల ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, సెక్రటరీ శ్రీ విశ్వనాథన్,టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ల నాయకత్వంలో ఓటు చోరి సంతక ప్రచార సమావేశం నిర్వహించి




ఒక్కరికి ఒక్క ఓటు మాత్రమే అని నియోజకవర్గం ప్రజలకు అవగాహన కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ లు, సంక్షేమా సంఘాల నాయకులు, యువజన నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కల నెరవేరబోతుంది

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించి మాదిరెడ్డిపల్లి నుండి లింగంపల్లి మీదుగా గొల్లగూడ రైల్వే స్టేషన్ వరకు రహదారి నిర్మించడానికి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం అందించడం జరిగిందని బిజెపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు ఆయన మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా రోడ్డు లేక మాదిరెడ్డిపల్లి నుంచి లింగంపల్లి మీదుగా గొల్లగూడ వరకు నాన్న కష్టాలు పడ్డ ప్రజలకు విముక్తి కలగడం సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. ఈ అంశంపై చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మంత్రి సీతక్కతో చర్చించి వెంటనే రోడ్డును వేయడానికి అతను చర్చించడం జరిగిందని పేర్కొన్నారు .సి ఆర్ ఆర్ కన్స్ట్రక్షన్ ఆఫ్ రూరల్ రోడ్స్ పథకం కింద నిర్మించడానికి మంత్రి సీతక్కను కోరడం జరిగిందని. అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కే.ఎస్.రత్నంతో పాటు మండల నాయకులు పాల్గొనడం జరిగింది.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ

## బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

లికుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ. 3,00,000/- సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత 7 చెక్కులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ లబ్ధిదారులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గద్దె నరసింహ, మాజీ ఎంపీటీసీ ఆకుల భార్గవ్, పీఏసీఎస్ డైరెక్టర్ అర్కల జీతయ్య, మాజీ వార్డు సభ్యులు ఉప్పరి బాలకృష్ణ మరియు నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాదిగల అలయ్ బలయ్ కార్యక్రమం

## మహా ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావ ఆధ్వర్యంలో దళిత, బహుజన నాయకులు, జర్నలిస్టులు, కళాకారుల హాజరు



**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

సూరారం గ్రామంలోని విఐపి ఫంక్షన్ హాల్‌లో 5వ మాదిగల అలయ్ బలయ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మహా ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యపాగ నర్సింగ్ రావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో మహా ఎంఆర్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం, మీడియా ఇంచార్జ్ రాగాల ఆనంద్ నేతృత్వంలో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.ఈ సందర్భంగా దళిత, బహుజన సంఘాల నాయకులు, జర్నలిస్టులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతకు నాంది పలికారు. వక్తలు మాట్లాడుతూ సమాజ ఐక్యతను బలోపేతం చేస్తున్నాయని, బహుజన సంకల్పానికి అద్దం పట్టుతున్నాయని అభిప్రాయపడ్డారు.ఈకార్యక్రమంలో కూకట్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు గూడ ఐలయ్య, దళిత సంఘాల నాయకులు విజయభాస్కర్,అమర్ బాబు,జాన్, దళిత కాలకారుడు సీనియర్ జర్నలిస్ట్ డప్పు రామస్వామి, దళిత సంఘాల నాయకులు కళాకారుడు దుడ్డు రాహుల్ , కుత్బుల్లాపూర్ దళిత సంఘాల మాజీ అధ్యక్షుడు గట్టు అశోక్, బీజేపీ కుత్బుల్లాపూర్ నాయకులు, పులి బలరామ్,వెంకట్రావు, అబ్రహం, సీనియర్ దళిత నాయకులు మేకల ఎల్లయ్యా , కుత్బుల్లాపూర్ సీనియర్ జర్నలిస్ట్ ఎల్లంపల్లి, గోపాల్ రెడ్డి, పవన్ రెడ్డి,నామ మోహన్,శ్రీకాంత్, బలరాజ్,రాజు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం చివరగా సాంస్కృతిక ప్రదర్శనలు, గీతాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. సమానత్వం, ఐక్యత, సామాజిక న్యాయం పట్ల ప్రతిజ్ఞతో ఈ వేడుక ముగిసింది.

# కుత్బుల్లాపూర్ పైప్‌లైన్ రోడ్డుపై స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం ఎప్పుడు..?



To
The Duputy Commissioner,
Qutbullapur circle, Hyderabad.

13/10/25

Respected sir

[illegible]

## ఎస్ఆర్డీపీ ప్రాజెక్టు కింద రూ.56 కోట్ల నిధులు మంజూరీ అయిన ఎందుకు నిర్లక్ష్యం....పులి బలరాం మరియు ఆకుల సతీష్ నాయకత్వం లో ప్రజావాణి లో ఫిర్యాదు

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సుచిత్ర నుండి షాపూర్ నగర్ వరకు వెళ్లే ప్రధాన రోడ్డులో ఫాక్ సాగర్ నాలాపై కేవలం 10 అడుగుల రోడ్ మాత్రమే ఉండటం వల్ల ప్రతిరోజూ వందలాది వాహనదారులు తీవ్ర ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారని ఈ సమస్యపై పలుమార్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేసినా, ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత పరిష్కారం లభించలేదని పులి బలరాం మరియు ఆకుల సతీష్ నాయకత్వంలో స్థానిక ప్రజలు కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నరసింహ గారికి ఫిర్యాదు సమర్పించారు. 2022లో ఎస్ఆర్డీపీ ప్రాజెక్టు కింద రూ. 56 కోట్ల నిధులు ఈ ప్రాంతానికి మంజూరయ్యాయని సంబంధిత జీవోలో స్పష్టంగా పేర్కొనబడిందని అన్నారు. అయితే ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదని ఆరోపించారు.కుత్బుల్లాపూర్ ప్రజలు దశాబ్దాలుగా ట్రాఫిక్ కష్టాలతో సతమతమవుతున్నారని. మూడు సార్లు హ్యాట్రిక్‌గా గెలిచిన టీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద 2022లో ఎస్ఆర్డీపీ కింద రూ. 56 కోట్ల నిధులు మంజూరయినట్లు చెప్పుకొని ప్రజలతో ప్రచారం చేసినా, ఈరోజు వరకు ఒక్క పనీ ప్రారంభం కాలేదు. ప్రజలతో మోసం చేసిన ఈ ఎమ్మెల్యేకి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని" అన్నారు.తన సొంత గ్రామంలోని రోడ్డు విస్తరణ పనుల వల్ల భూములు కోల్పోయిన ప్రజలకు ఇప్పటివరకు నష్టపరిహారం కూడా ఇవ్వలేని చేతగాని ఎమ్మెల్యే ఇప్పుడు బ్రిడ్జ్ పనులు చేయకుండానే సన్మానాలు చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. వెంటనే



ఎస్ఆర్డీపీ మరియు జీహెచ్ఎంసీ అధికారులు స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు ప్రారంభించకపోతే మున్సిపల్ ఆఫీస్ ముందు భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు.జీడిమేట్ల డివిజన్‌లో పార్క్ అభివృద్ధి పనులు తక్షణమే ప్రారంభించాలిఅలాగే జీడిమేట్ల డివిజన్ పరిధిలోని రుక్మిణి ఎస్టేట్ కాలనీలో పార్క్ స్థలాన్ని ఎమ్మెల్యే బంధువులు ఆక్రమించినట్లు స్థానికులు ఫిర్యాదు చేయగా, హైడ్రా అధికారులు తక్షణమే స్పందించి ఆ స్థలాన్ని రక్షించి, కాంపౌండ్ వాల్ నిర్మించి బోర్డు ఏర్పాటు చేశారని వారు అన్నారు.అయితే ఇప్పటివరకు పార్క్ శుభ్రత, పచ్చదనం, బెంచీలు, పిల్లల ఆట స్థల అభివృద్ధి వంటి పనులు చేపట్టకపోవడంపై పులి బలరాం మరియు ఆకుల సతీష్ డిప్యూటీ కమిషనర్‌ను నిలదీశారు. దీనిపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ వారం రోజుల్లో పార్క్‌ను పూర్తిగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారుకుత్బుల్లాపూర్ పైప్‌లైన్ రోడ్డుపై ఫాక్ సాగర్ మీద స్టీల్ బ్రిడ్జ్ పనులు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.రుక్మిణి ఎస్టేట్ పార్క్ అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు.ప్రాజెక్టు నిధులు వృథా కాకుండా సంబంధిత అధికారులపై పర్యవేక్షణ బలోపేతం చేయాలన్నారు.

**ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, అరుణ్ రావు, జగదీష్ గుప్తా, దయాకర్, రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.**

# పార్టీ శ్రేణుల అభిప్రాయం సేకరించి నూతన డిసిసి అధ్యక్షుని ఎంపిక జరుగుతుంది

## సంఘటన్ సృజన్ అభియాన్ కు విస్తృత ప్రచారం కల్పించాలి

### ఎఐసిసి పరిశీలకులు సారత్ రౌత్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పారదర్శకంగా కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుని ఎంపిక చేయడం కోసం సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఏఐసిసి పరిశీలకులు సారత్ రౌత్ అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం మొదట గుజరాత్ లో విజయవంతంగా నిర్వహించిన తరువాత ,మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్,పంజాబ్, ఝూర?ండ్ రాజస్థాన్ రాష్ట్రాల్లో పార్టీ శ్రేణుల నుండి అభిప్రాయం సేకరించి డిసిసి అధ్యక్షులు ఎంపిక చేసినట్టు ఆయన చెప్పారు. ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడం కోసం, దేశవ్యాప్తంగా యువతను కలవడం కోసం భారతదేశము యొక్క సమైక్యత సమగ్రత కోసం భారత్ జోడో యాత్రని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు మరియు మణిపూర్ నుంచి ముంబై వరకు చేపట్టి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను కలిశారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. యువ నాయకులు, ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆలోచన ప్రకారం పార్టీలో సంస్కరణలు తీసుకురావడంలో భాగంగా డిసిసి అధ్యక్షుడి ఎంపిక కోసం జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామాలలో తాను పర్యటిస్తానని అందరి అభిప్రాయాలు తెలుసుకుని డిసిసి అధ్యక్షుని ఎంపికలో యువతకు ప్రాధాన్యత ఇస్తూ,ఓబీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల నుండి ఆరుగురు పేర్లు ఏఐసిసికి పంపిస్తామని, వారిలో ఒకరిని డిసిసి అధ్యక్షునిగా ఎఐసిసి ఎంపిక చేస్తుందని ఆయన తెలిపారు. పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు పౌర సమాజం ఎన్జీవోలను కలుస్తానని, ఎవరైనా తమ అభిప్రాయం తెలుపవచ్చని ఆయన అన్నారు. ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయం ప్రకారం ఉత్తమమైన వ్యక్తులను తాను సెలెక్ట్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.పార్టీ కోసం



లాభాపేక్ష లేకుండా పనిచేసే వారిని, పార్టీ అబివృద్ధి కోసం పనిచేసే వారిని ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి ఇటు ప్రభుత్వము ఇటు పార్టీ కూడా పటిష్టం అయ్యేవిధంగా డిసిసి అధ్యక్షుని ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, పిసిసి జనరల్ సెక్రటరీ చకిలం రాజేశ్వరరావు, ఓబీసీ నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ చైర్మన్లు అరుణ్ కుమార్, నరేష్ సుమతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ ప్రగడ కిషన్ రావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలి, మండల పార్టీ అధ్యక్షులు వీరన్న నాయక్, తూముల సురేష్ రావు, కోతి గోపాల్ రెడ్డి, కందాల వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేములపల్లి వాసుదేవ రావు, దండి రమేష్, జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షుడు కక్కిరెని శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్, కోదాడ,హుజుర్ నగర్ మండల,బ్లాక్ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు తథ్యం

### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి

**దేవరకొండ నీలగిరి వార్త**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం బై ఎలక్షన్ లో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా యువజన కాంగ్రెస్ అధ్యర్యంలో నిర్వహించిన సభను ఉద్దేశించి ప్రసంగించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి .ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ప్రసంగించిన లక్ష్మి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ గారిని గెలిపిస్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ , యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి స్టేట్ ఇంచార్జ్ ఖాలీద్ మరియు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పాల్గొనడం జరిగింది.



# సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 13**

శ్రీ శ్రీ శ్రీ యల్లమ్మ తల్లి, పోలేరు ముత్యాలమ్మ తల్లి, మైసమ్మ తల్లి దేవాలయాల ప్రతిష్టాపన సందర్భంగా కొండారపు బ్రదర్స్ స్వగృహమన నిర్వహించిన సత్యనారాయణ స్వామీ వ్రతంలో పాల్గొన్న బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులునల్లమోతు సిద్ధార్థ దామరచర్ల గ్రామములో నూతనంగా శ్రీ శ్రీ శ్రీ యల్లమ్మ తల్లి, పోలేరు ముత్యాలమ్మ తల్లి, మైసమ్మ తల్లి దేవాలయాలు నిర్మించి మంగళవారం ప్రారంబించబడుతున్న సందర్భంగా కొండారపు బ్రదర్స్ స్వగృహములో నిర్వహించిన సత్యనారాయణ స్వామీ వ్రతంలో బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.. ఈ సందర్భంగా దామరచర్ల మండలం తో పాటు నియోజకవర్గ ప్రజలు పాడి పంటలు, పసిడి సిరులతో కళ కళ లాడాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమములో అంగోతు హతిరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి,సోము సైది రెడ్డి,బాల సత్యనారాయణ,కొత్తా మర్రెడ్డి, తిరంశెట్టి కోటేశ్వర రావు, రఫీ భాయ్,జానకిరాములు,బంగారు రెడ్డి,బ్రహ్మ చారి,నీరుకంటి శ్రీనివాస్ నాయుడు, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు..



# కొండమల్లేపల్లిలో భారీ వర్షం

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

స్థానిక కొండమల్లేపల్లి పట్టణంలో గల కుంట భారీ వర్షాలతో నిండిపోయింది. అలాగే సంత ప్రాంతంలో కల మిషన్ భగీరథ పైప్ లైన్ లీకై నీరు కుంటలోకి చేరింది. మిషన్ భగీరథ లీకేజీ నీటితో పాటు, ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కుంట నిండి పరిసర ప్రాంతాల్లో గల ఇండ్లలోకి నీరు చేరుతుంది. కుంట నిండడంతో పరిసర ప్రాంతాల్లో గల ఇళ్లలోని ప్రజలు భయంతో బెంబేలెత్తుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి మిషన్ పేరుకి పైప్లైన్ లీకేజ్ ని సరిచేసి ఇళ్లలోకి నీళ్లు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# రక్తహీనతకు గురి కాకుండా పోషకాహారాలు తీసుకోవాలి: అన్నారం సెక్టార్ సూపర్వైజర్: రాధిక

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 13**

మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో "సెప్టెంబర్ -17 నుండి అక్టోబర్-16" వరకు పోషణ మాసం కార్యక్రమాలు భాగంగా సీడీపీఓ మమత ఆదేశాల ప్రకారం అన్నారం సెక్టార్ పరిధిలో వెంకటాద్రి పాలెం లో ప్రాథమిక ఉన్నత పాఠశాల లో పోషణ మాసం కార్యక్రమం చేయడం జరిగింది ఈరోజు షెడ్యూల్ లో భాగంగా సూపర్వైజర్ %వా% రాధిక మాట్లాడుతూ పిల్లలు తినే పోషకాహారం , రక్తహీనత కు గురి కాకుండా తీసుకునే ఆహారాలు గురించి తల్లులు పిల్లలకి అలాగే కిశోర బాలికలు రుతుచక్రం సమయం లో పాటించాల్సిన పరిశుభ్రత గురించి వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు బి.సాగరయ్య మాట్లాడుతూ పిల్లలు అందరూ చిరు ధాన్యాలు పైన అవగాహన కలిగి ఉండాలి. కేవలం వరి అన్నమే కాకుండా అన్ని రకాల చిరు ధాన్యాలు పోషకాహారంగా తీసుకోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కవిత సునీత శారద యశోద నసీమా సుల్తానా ఆయమ్మ సైదమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు దస్తగిరి శైలజ గ్రామస్తులు, తల్లులు,పిల్లలు పాల్గొన్నారు



# ఆర్ కృష్ణయ్య ని విమర్శించే అర్హత, స్థాయి సిపిఎం నాయకులకు లేదు ...

### - బీ.సీ.విద్యార్థి సంఘం జాతీయప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ ......

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 13**



మునగాల:బీ.సీ.సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య,ని విమర్శించే హక్కు సిపిఎం నాయకులకు లేదు అని బీ.సీ.విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ విమర్శించారు, ఈ సందర్భంగా మునగాలలో సోమవారం మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా పేద వర్గాల కోసం ఆర్ కృష్ణయ్య పోరాడుతున్నారని మడుగు బలహీన వర్గాల విద్యార్థులు అగ్రవర్ణాలలోని పేదలు ఉన్నత చదువులు చదువుకోవాలని ఆమరణ నిరాహార దీక్ష చేస్తే 2004లో నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ ప్రవేశపెడితే ఈనాడు పేద విద్యార్థులు డాక్టర్లు ఇంజనీర్లు అవుతున్నారని గుర్తు చేశారు పేద విద్యార్థుల కోసం గురుకులాలు బీసీ హాస్టల్స్ కోసం ఎంతో ఉద్యమించారని అలాగే నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్ల కోసం పోరాటాలు చేశారని కృష్ణయ్య పోరాట పట్టిమ చూసి ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి మంత్రి పదవి ఇస్తామంటే సున్నితంగా తిరస్కరించి బీసీ హక్కుల కోసం పోరాడరని ఆయన ఏనాడు పదవుల కోసం పాకులాడలేదని పార్టీలే జనంలో ఆయనకున్న బలాన్ని చూసి చంద్రబాబు నాయుడు 2014లో టిడిపి ముఖ్యమంత్రి అభ్యర్థిగా అవకాశం ఇచ్చారని 2018లో మిర్యాలగూడ నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజ్యసభ సీటు ఇచ్చారని ప్రధానమంత్రి మోడీ ఆయన పోరాట పట్టిన గుర్తించి మరల రాజ్యసభ పదవి ఇచ్చారని అన్నారు ఆర్ కృష్ణయ్య గారిని విమర్శించేముందు సిపిఎం నాయకులు కొంతమంది పెత్తందారులకు గులాంగిరి చేయడానికి ఇలాంటి విమర్శలు చేస్తున్నారని వారుఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుని వ్యతిరేకించిన పార్టీ అని ఇప్పుడు కూడా బీసీలకు మరోసారి అన్యాయం చేయాలని చూస్తున్నారని అన్నారు 2024లో సిపిఎం పార్టీ తరఫున బలహీనవర్గాల అభ్యర్థి మట్టపల్లి సైదులు నిలబడితే సిపిఎం బలంగా ఉన్న గ్రామాలలోనే ఓట్లు రాలేదని అన్నారు ఒక్కసారి సిపిఎం నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని ఎన్నో సంవత్సరాలుగా బీసీల కోసం పోరాటం చేస్తున్న ఆర్ కృష్ణయ్య గారిని విమర్శించే హక్కు ఒక్కరోజు కూడా బీసీల కోసం పోరాటం చేయని ఆ నాయకులకు లేదని అలాగే కొంతమంది పెత్తందారులకు ఊడిగం చేయడానికి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే బీసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో బత్తుల రాంబాబు, బడేటి సత్యం, నాగరాజు, నారగని నరేష్, సతీష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుడికి సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఇస్లాంపూరలో శనివారం గుంతలో పడిన ఓ వృద్ధుని మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికుడు చాకచక్యంగా కాపాడాడు. లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో సోమవారం పారిశుద్ధ్య కార్మికుడు హరి నాయక్ ను ఘనంగా సన్మానించారు. తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ పట్టణంలోని మూడో వార్డులో ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలలో నీరు చేరడంతో చిత్రం సత్తయ్య ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి అర్థనాదాలు చేస్తూ ఆదుకోవాలని అరుస్తుండడంతో సమీప కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే సమాచారం అందుకున్న హరి నాయక్ మున్సిపల్ కార్మికుడు వృద్ధున్ని కాపాడి ప్రాణాలతో సురక్షితంగా బయటికి తీసుకొచ్చాడు. ఈ సందర్భాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ మానవీయ కోణంలో చూసి సన్మానించి అభినందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి, జెడ్ సి వనం శ్రీనివాసులు, డాక్టర్ పి జె శ్యామ్ సన్, సైదులు అంజాద్ ఫయాజ్ రాజు, ఆంజనేయులు, మహేష్, సిత్యా నాయక్, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.




# సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే రంగన్న

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 13**

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మిర్యాలగూడ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల నాయకులు పిల్లుట్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 నెలలుగా గ్రామాలలో పాలన వ్యవస్థ లేకపోవడంతో అనేక సమస్యలు నెలకొన్నాయని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో పారిశుధ్య వీధి దీపాలు అస్తవ్యస్తంగా మారాయని సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్థానిక సమస్యలు ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన కోసం గ్రామస్థాయిలో ఉద్యమాలు జరిపి అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పోరాటాలు చేసి ఎర్రజెండా అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, మండల నాయకులు చౌగాని వెంకన్న, ఉన్నాం వెంకటేశ్వర్లు , సైదమ్మ ,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ ఎల్ఐసి కార్యాలయంలో కామ్రేడ్ శేఖర్ సంతాప సభ

### శేఖర్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఎల్ఐసి ఉద్యోగులు డి వో లు ఏజెంట్లు

### ఆయన సేవలు వెలకట్టలేనివి

### శేఖర్ కుటుంబానికి అన్ని విధాల సహాయం అందిస్తాం

**దేవరకొండ నీలగిరి వార్త**

నిన్న మొన్నటి వరకు మాతోనే కలిసిమెలిసి నవ్వుతూ సరదాగా ఉన్నటువంటి వ్యక్తి నేడు మన నుండి దూరమయ్యాడు అన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని ఆయన మరణించినప్పటికీ ఆయన స్మృతులను ఎన్నటికీ మరిచిపోలేమని బాధతప్త హృదయాలతో బరువెక్కిన గుండెలతో ఎక్కి ఎక్కి ఏడుస్తూ శేఖర్ మళ్లీ ఎప్పుడు వస్తావు అంటూ కన్నీటి పర్యంతం అయ్యారు . దేవరకొండ ఎల్ఐసి డివిజన్ ఎస్ బి ఎం ,ఉద్యోగులు ,డి వో లు ఏజెంట్లు. ఎల్ఐసి లో ఉద్యోగిగా కాకుండా కుటుంబ సభ్యుడిగా మాతో గడిపిన క్షణాలను ఒక్కొక్కరిగా జ్ఞప్తి తెచ్చుకుంటూ జోహార్లను అర్పించారు.దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో పనిచేస్తున్న కామ్రేడ్ శేఖర్ మృతి పట్ల సోమవారం బ్రాంచ్ కార్యాలయంలో సంతాప సభను ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్ కామ్రేడ్ శేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా ఎల్ఐసి సిబ్బంది ఏజెంట్లు నివాళు లర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఒక మంచి ఉద్యోగిని కోల్పోవాల్సి వచ్చిందని ఇది అత్యంత బాధాకరంగా పలువురు మాట్లాడుతూ తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఐసి సీనియర్ ఉద్యోగులందరికీ ఏజెంట్లకు ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయరాదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసి బ్రాంచ్ సిబ్బంది ఎల్ఐసి యూనియన్ నాయకులు ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# సెయింట్ పాల్స్ హై స్కూల్ బస్ కు తప్పిన ప్రమాదం

నేలమర్రిచెరువులోకి దూసుకెళ్లిన సెయింట్ పాల్స్ పాఠశాలబస్సు

ప్రమాద సమయంలో బస్సులో 15 మంది విద్యార్థులు వాహన చోదకుడు

స్థానికుల సహాయంతో సురక్షితంగా బయటపడ్డ విద్యార్థులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 13**

మునగాల:మండలపరిధిలోని నేలమర్రి గ్రామంలో చెరువులోకి దూసుకెళ్లిన ప్రైవేట్ పాఠశాల బస్సు వివరాల్లోకి వెళ్ళితే చివ్వెంల మండలం వల్లభాపురం గ్రామానికి సంబంధించిన సెయింట్ పాల్స్ హై స్కూల్ బస్సుకు పేను ప్రమాదం తప్పింది, గుంజలూరు నుంచి బయలుదేరిన బస్సు అక్కడ పది మంది విద్యార్థులను బస్సులో ఎక్కించుకొని నేలమర్రి వస్తుండగా నేలమర్రి కట్టమీద బస్సు చెరువులోకి వెళ్లింది చక చైక్కంగా డ్రైవరు వెంటనే మేల్ కొని బస్సుని కంట్రోల్ చేశారు,కట్టమీదరోడ్డు చాలా చిన్నదిగా ఉండటం వలన ఈ ప్రమాదం ఎదురుగా వస్తున్న వెహికల్ ని అదుపు చేస్తూ బస్సు చెరువులోకి పోవడం జరిగింది, స్థానికుల సహాయంతో విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసి పంపించడం జరిగింది,కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి,తక్షణమే మా నేలమర్రి చెరువు కట్టను వెడల్పు మరియు డబల్ రోడ్డు చేసి ఈప్రమాదాలభారీనుండి అరికట్టాల్సిందిగా నేలమర్రి గ్రామ ప్రజలు కోరుచున్నారు. ఈకార్యక్రమంలో నేలమర్రి గ్రామ యువకులు బచ్చలకూరి రాంబాబు కృష్ణారెడ్డి, సతీష్, నాగయ్య, రంగయ్య, సుందరయ్య, సైదులు, ఉపేందర్, శ్రీను, నాగార్జున, చిట్యాల గోపి, గుడిపూడి వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు,






# హనుమాన్ దీక్ష వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

జై శ్రీరామ్ జై హనుమాన్ స్వామియే శరణం ఆంజనేయ శ్రీ శ్రీ కేతావత్ జయరాం గురుస్వామి గారి ఆదేశాల మేరకు హనుమాన్ దీక్ష వాల్ పోస్టర్స్ కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో దుర్గా నగర్ కాలనీ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ శక్తి జాగరణ సమితి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. కార్యక్రమంలో హనుమాన్ శక్తి జాగరణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేశ్వరం శివయ్య చారి గురుస్వామి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వట్టిపల్లి ఆంజనేయులు గురుస్వామి, హనుమాన్ శక్తి జాగరణ సమితి పట్టణ అధ్యక్షులు భూతరాజు దాసు గురుస్వామి, యువజన విభాగ్గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకుల రవి గురుస్వామి, హనుమాన్ శక్తి జాగరణ సమితి మండల అధ్యక్షులు భూతరాజు ఆంజనేయులు గురుస్వామి,భూతరాజు భరత్ కుమార్, హనుమాన్ శక్తి జాగరణ సమితి మండల ప్రధాన కార్యదర్శి బోడ శివ గురుస్వామి సత్తయ్య స్వామి,భూతరాజు సైదులు,భూతరాజు ఆంజి,కందుల వెంకట్ రెడ్డి, రేడియం ఆంజి, లచ్చిరాం, చింటూ తదితరులు పాల్గొన్నారు..



# విద్యుత్ ను అధికంగా వాడే కుటుంబాల వారికి పిఎం సూర్య ఘర్ యోజన పథకం ఒక వరం లాంటిది

శివ సాయి మార్కెటింగ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ శ్రీనివాస్ గుప్త

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

నెలకు 2000 నుంచి 3000 కరెంట్ బిల్లు కడుతున్న వారు, నెలకు 300 యూనిట్ ల కంటె ఎక్కువగా విద్యుత్ వాడుతున్న వారి కోసం ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన అనే ఒక అద్భుతమైన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, శివసాయి మార్కెటింగ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ శ్రీనివాస్ గుప్త అన్నారు. సోమవారం ఆయన తన కార్యాలయం లో మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా ప్రతి ఒక్కరూ సోలార్ పవర్ కు మారవచ్చని తెలిపారు. సోలార్ పవర్ ద్వారా అధికంగా వచ్చే కరెంట్ బిల్లును జీరో చేసుకోవచ్చని, ఇందుకు కావాల్సిందల్లా ఒక సోలార్ ప్యానల్ ని ప్రజలు ఇంటి మీద అమర్చుకోవడమేనని శ్రీనివాస్ గుప్త చెప్పారు. ఇందుకు 2,10,000/- వరకు ఖర్చు అవుతుందని, దీనిలో 78,000/- కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని ఆయన అన్నారు. బ్యాంకు రుణాన్ని నెల నెల వాయిదాల ద్వారా చెల్లించవచ్చని చెప్పారు. మధ్య తరగతి ప్రజలకు పిఎం సూర్య ఘర్ యోజన పథకం చాలా ప్రయోజనకరంగా వుంటుందని అన్నారు. శివసాయి మార్కెటింగ్ ద్వారా ఇప్పటికే చాలామంది సోలార్ ప్యానల్ ను ఏర్పాటు చేసుకున్నారని, తద్వారా అధిక కరెంటు బిల్లుల నుండి విముక్తి పొందారని అన్నారు. సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసిన తరువాత సౌరశక్తిని విద్యుత్ శక్తిగా వాడుకోవచ్చని, తద్వారా ఇంట్లో ఏసీలు వాషింగ్ మిషన్ , టీవీ రిఫ్రిజిరేటర్ ఇంకా లైట్లు ఫ్యాన్లు ఏదైనా సరే రెండు కిలో వాట్స్ నుంచి మూడు కిలో వాట్స్ వరకు కూడా విద్యుత్ శక్తి అందుబాటులోకి వస్తుందని, ఇందుకు నెలనెల కరెంటు బిల్లు కట్టవలసిన బాధ తప్పుతుందని చెప్పారు. ఈ సోలార్ ప్యానల్ 30 సంవత్సరాలు వరకు పనిచేస్తాయని, ఇవి టాటా కంపెనీ వారు తయారు చేసిన నాణ్యత గల సోలార్ ప్యానల్ తమ సంస్థ ద్వారా ఇస్తామని ఆయన అన్నారు.





# ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఒక రాజకీయ శకం ముగిసింది

ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ జెండా నిలబడిందంటే ఆర్డిఆర్ వల్లనే

ఎస్సారెస్పీ స్టేజ్ -2 ప్రాజెక్టుకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరుపై రెండు రోజుల్లో జీవో

నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**





ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక రాజకీయ శాఖ ముగిసిందని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివంగత మాజీమంత్రి సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి రెండు నిమిషాలు మౌనం పాటించి మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని అన్నారు. భారతదేశంలో నల్గొండ ఎంపి సీటు గెలుపు అరుదైన గెలుపు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దినదిన అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డుల పంపిణీ, ఫ్రీ బస్సు, రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఇలా అన్నిట్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంది అని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలంగా నిలబెడతామని తెలిపారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరును ముఖ్యమంత్రి ఖరారు చేశారని రెండు రోజులలో జీవో వస్తుందని తెలిపారు. ఎస్సారెస్పీ నీళ్ల కోసం రాంరెడ్డి దామోదర్ రెడ్డి రక్త దర్పణం చేశారని తెలిపారు. దానివలన ఆ నీళ్లు ఈరోజు ఈ ఉమ్మడి నల్గొండ జిల్లాకు వస్తున్నాయని తెలిపారు. తొందర్లోనే గోదావరి జలాలు సూర్యాపేటకు తీసుకొని వస్తామని తెలిపారు. సూర్యాపేటకు ఆరు లైన్ల రోడ్డును, రైల్వే లైన్ల ను తీసుకొని వస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో భారతదేశంలో 29 రాష్ట్రాలలో ఎక్కువ వరి పంట మన తెలంగాణలోనే పండుతుందని తెలిపారు. ఈ సీజన్లో 148 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి జరిగిందని అన్నారు. ప్రస్తుతం 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే హుజూర్ నగర్ లో ఈనెల 26న పెద్ద ఎత్తున నిరుద్యోగులకు జాబు మేళ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూ చేసి వారు చదివే చదువుకు తగిన జాబును ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, పిసిసి జనరల్ సెక్రటరీ చకిలం రాజేశ్వరరావు, ఓబీసీ నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ చైర్మన్లు అరుణ్ కుమార్, నరేష్ సుమతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ ప్రగడ కిషన్ రావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలి, మండల పార్టీ అధ్యక్షులు వీరన్న నాయక్, తూముల సురేష్ రావు, కోతి గోపాల్ రెడ్డి, కందాల వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేములపల్లి వాసుదేవ రావు, దండి రమేష్, జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షుడు కక్కిరెని శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్, కోదాడ,హుజుర్ నగర్ మండల,బ్లాక్ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాపులు ఊరి బయటే ఉండాలి

సాయంత్రం 4:00గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకే

మధ్యాన్ని విక్రయించాలి -పలు అంశాలతో కూడిన వినతి

పత్రాన్ని ఎక్సైజ్ సూపరిండెంట్ కు అందజేత-బెల్ట్ షాపులు

లేకుండా చేయాలని మరో అడుగు ముందుకు వేసి...-వైన్

షాప్ యాజమాన్యానికి పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే

రాజగోపాల్ రెడ్డి

**గట్టుప్పల్, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 13:**



రాష్ట్రవ్యాప్తంగా నూతన వైన్ షాపులకు టెండర్ల ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో సోమవారం మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైన్ షాపులకు టెండర్లు వేసే వారికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పలు సూచనలు చేశారు.నియోజకవర్గంలో ఇప్పటికే విచ్చలవిడిగా మద్యం అందుబాటులో ఉన్న నేపథ్యంలో బెల్ట్ షాపుల నిర్మూలన ఉద్యమం చేపట్టి గ్రామాలలో బెల్ట్ షాపులు లేకుండా చేసిన ఎమ్మెల్యే.. మరో అడుగు ముందుకేసి నూతన వైన్ షాపులను దక్కించుకుంటున్నవారికి కొన్ని విన్నపాలు చేశారు... మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా వైన్ షాపులను దక్కించుకునే వారు లిఊరి బయట మాత్రమే వైన్ షాపులను పెట్టుకోవాలని, సిట్టింగు లేకుండా చూసుకోవాలని, బెల్ట్ షాపులకు మద్యం విక్రయించొద్దని, వైన్ షాపుల యజమానులు సిండికేట్ గా మారుద్దని , మద్యాన్ని సాయంత్రం 4:00గంటల నుండి రాత్రి 9:00 గంటలకు మాత్రమే విక్రయించుకోవాలని ఒక ప్రకటనలో సూచించారు.ఈ నిర్ణయం ఎవరిని ఇబ్బంది పెట్టడానికి కాదని నియోజకవర్గ ప్రజలు యువత మద్యం మత్తు వదిలి ఆర్థికంగా ఎదగాలనేది నా కోరికఅంటూనే.. ఈ ప్రయత్నం వల్ల ప్రజల ఆరోగ్యం బాగుపడితే వారి జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని, ఇంట్లో యజమాని తాగకుండా ఉంటే మహిళలు ఆర్థికంగా సాధికారత సాధిస్తారని అందుకే ఇటువంటి సూచనలు చేస్తున్నామని తెలిపారు.తాను త్రాగుడికి వ్యతిరేకం కాదని, ఉదయం నుండి సాయంత్రం వరకు అదే పని మీద తాగుతూ తాగుడుకు బానిసలుగా మారుతున్న విధానానికి వ్యతిరేకం అన్నారు.. ఉదయం నుండి సాయంత్రం వరకు పనిచేసుకోవాలని దాని తర్వాత తాగుడు గురించి ఆలోచించాలని మునుగోడు నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామాలలో పర్యటిస్తున్న సందర్భంలో యువత తాగుడుకు బానిసై విచక్షణారహితంగా ప్రవర్తించడం చూశానని, ఎంతోమంది యువకులు 30 ఏళ్ల లోపు వారే తాగుడుకు బానిసై చనిపోతే మహిళలు చిన్నతనంలోనే భర్తను కోల్పోయి ఆ కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని తమ పిల్లలను పోషించడానికి వారు పడరాని పాట్లు పడుతున్న ఆవేదనలో నుండి వచ్చిన నిర్ణయమే బెల్ట్ షాపుల నిర్మూలన, మద్యం షాపుల సమయాల మార్పు అన్నారు.గత పది సంవత్సరాలుగా గ్రామాలలో సామాజిక రుగ్మతగా మారిన అధికమద్యం సేవనాన్ని తగ్గించి, కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్న ప్రయత్నమే ఇది అని అన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపుమేరకు ఈరోజు మునుగోడు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ కార్యాలయానికి చేరుకుని మునుగోడు నియోజకవర్గం లో వైన్ షాప్ టెండర్లు వేసే వారికి గమనిక అంటూ కొన్ని అంశాలతో కూడిన వినతి పత్రాన్ని ఎక్సైజ్ సూపరిండెంట్ కు అందించారు. వినతి పత్రం అందించిన వారిలో చండూరు, నాంపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 13:**

సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన ఓర్సు దశరథ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ తక్షణసాయంగా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుమార్తె గంగోత్రి ( 2సం) భవిష్యత్తు, ఉన్నత చదువుల కోసం తమ వంతు సహాయంగా ప్రతినెల 3000 చొప్పున పోస్ట్ ఆఫీస్ నందు డిపాజిట్ చేస్తామని ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం...సోమవారం పోస్ట్ ఆఫీస్ నందు డిపాజిట్ చేసి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్, అమ్మాయి భవిష్యత్తుకు పూర్తి బాధ్యత తమదేనని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఫౌండేషన్ సభ్యులు అభిమానులు పాల్గొన్నారు.



# గాంధీజీ లక్ష విగ్రహాల సేకరణకు శ్రీకారం

గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 13:**

గాంధీ జ్ఞాన ప్రతిస్టాన్ స్వర్ణోత్సవాల సందర్భంగా నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థలలో "గాంధీజీ లక్ష విగ్రహాల సేకరణ" కార్యక్రమాన్ని గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులుతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. మొట్టమొదటగా గాంధీజీ విద్యాసంస్థల నుండి పది విగ్రహాలకు గాను15 వేల రూపాయలు అందించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ,దానికి గాంధీ సంస్థల నిర్వాహకులు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఇక్కడి నుండి ప్రారంభించి, ప్రతి మండల ,జిల్లా కేంద్రాలలో గాంధీజీ విగ్రహాల తయారీకి అవసరమైన ఆర్థిక వనరులను సమీకరించి, లక్ష విగ్రహాల రూపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని వారు అన్నారు.ఈ విగ్రహాలన్నింటినీ హైదరాబాదులో నిర్వహించే ప్రత్యేక ప్రదర్శన కార్యక్రమంలో ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని అన్నారు. గతంలో మహాత్మా గాంధీ సిద్ధాంతాలు, అవగాహన సదస్సులు మరియు గాంధీజీ వేషధారణ కార్యక్రమం పేరిట గాంధీజీ నడక, నడవడిక వంటి విభిన్న కార్యక్రమాలు కూడా ఇదే ప్రాంతం నుండి ప్రారంభించి లిగిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు"లో స్థానములో చోటు సాధించి, అదే స్ఫూర్తితో ఇది మాకు సెంటిమెంట్ గా భావించి "గాంధీజీ లక్ష విగ్రహాల సేకరణ "కార్యక్రమాన్ని ఇక్కడి నుండి ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాంధేయవాదులు, ప్రకృతి ప్రేమికులు ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రతి ఒక్క సామాన్య పౌరుడు ఆర్థికంగా, నైతికంగా మద్దతు ఇవ్వాలని కోరారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం స్వదేశీ ,స్వాలంబన, స్వాభిమానం తో కూడిన జీవితం సాధించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగని, ఈ స్ఫూర్తిని మన ప్రస్తుత తరానికి రానున్న యువతకు చేరవేసే విధంగా ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని, గాంధీజీ విజ్ఞానాన్ని ఈ ఉద్యమం ద్వారా సుస్థిర అభివృద్ధి ,శాంతి, నైతిక విలువలు మరియు సామాజిక సంఘీభావం బలోపేతం కావడానికి, అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రపంచంలోనే గాంధీజీ ఎత్తైన విగ్రహం ఏర్పాటు చేసి గాంధీజీ విజ్ఞానాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి చేస్తున్న కృషికి సంఘీభావంగా ఈ లక్ష విగ్రహాల కార్యక్రమం చేపట్టినట్లు సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి. రావు,రాష్ట్ర నాయకులు పుచ్చకాయల వెంకటరెడ్డి, ట్రస్మా చండూరు, నార్కట్ పల్లి మండల అధ్యక్షులు గొట్టిపర్తి చంద్రశేఖర్,అశోక్ ,పల్లె శ్రీనివాస్ గౌడ్, శిరంశెట్టి శ్రీధర్ బాబు, సరికొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# వ్యర్థాల ఆధారిత వాతావరణ ప్రమాదాల పరిష్కరమే లక్ష్యం

నగర మేయర్ గుండు సుధారాణి

ఏం ఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో ప్రజెంటేషన్.

కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి హాజరైన మేయర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వ్యర్థాల ఆధారిత వాతావరణ ప్రమాదాల పరిష్కరమే లక్ష్యం గా పనిచేస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏం ఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో నిర్వహించిన దృశ్య మాధ్యమ సమీక్ష ప్రజెంటేషన్ కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పాల్గొన్నారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నగరంలో పర్యావరణ పరిరక్షణ తో పాటు పౌరుల ఆరోగ్యం ఘన వ్యర్థాల నిర్వహణను బలోపేతం చేయడానికి ప్రముఖ జాతీయ పరిశోధన విధాన సంస్థలతో మార్గదర్శక సహకారాన్ని తీసుకోవడం జరుగుతుందని ఏం ఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఏం ఎస్ ఎస్ ఆర్ ఎఫ్ ఐ ఐ టి మద్రాస్, శ్రీ రామచంద్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఎస్ ఆర్ ఐ హెచ్ ఈ ఆర్వారి భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతుందని వ్యర్థాలతో మొదలయ్యే వాతావరణ ప్రమాదాలను, ముఖ్యం గా బహిరంగంగా నిర్వహించే డంప్‌సైట్‌ల తో పాటు నిర్వహించబడని వ్యర్థాల నుండి ఉత్పన్నమయ్యే అంత్య ఉత్పన్నాలను విషపూరిత వాయువులను నిరోధించడం ద్వారా ప్రజల్లో ఆరోగ్య సమానత్వాన్ని పెంపొందించడం ఈ సహకారం యొక్క ప్రధాన లక్ష్యం అని అస్థిర సేంద్రీయ సమ్మేళనాలు కణ పదార్థాలతో కూడిన విష తుల్యపదార్థాలు - మానవ ఆరోగ్యానికి, వాతావరణ స్థిరత్వానికి తీవ్రమైన ముప్పును కలిగిస్తాయని ఈ భాగస్వామ్యం ద్వారా, వరంగల్ నగరం లో స్థిరమైన వ్యర్థాల నిర్వహణ పర్యావరణ ఆరోగ్య పర్యవేక్షణకు ఒక సజీవ ప్రయోగశాలగా మారడం తో పాటు ఇతర పట్టణ స్థానిక సంస్థలకు స్ఫూర్తి గా నిలుస్తాయని ఇందులో భాగం గా పర్యావరణ కాలుష్యం ప్రజారోగ్య సమస్యలపై దృష్టి సారించి నగరం లో సహకార పరిశోధనను చేపడుతుందని అదే సమయంలో మెరుగైన వ్యర్థాల నిర్వహణ బలోపేతం చేయబడిన పర్యావరణ ఆరోగ్య పర్యవేక్షణ వైపు చర్య తీసుకుంటారని వ్యర్థాల నిర్వహణకు వరంగల్ ఒక బెంచ్‌మార్క్ నగరంగా అవతరించడానికి అవకాశం గా నిలుస్తుందని,స్థిరమైన పట్టణ నిర్వహణ పట్ల నిబద్ధత, పౌరుల ఆరోగ్యకరమైన, వాతావరణ స్థిరమైన భవిష్యత్తును నిర్మించడంలో ఈ సంస్థ కార్పొరేషన్ కు సంపూర్ణ సహకారం అందించనుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకు ముందు సంస్థ చేపట్టబోయే కార్యక్రమ వివరాలను ప్రిన్సిపల్ సైంటిస్ట్ దృశ్య మాధ్యమం ద్వారా ప్రదర్శించారు.ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎస్ ఈ సత్యనారాయణ ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఏ సి పి లు ఖలీల్ ప్రశాంత్ రజిత శ్రీనివాస్ రెడ్డి ఈ ఈ లు రవి కుమార్ మహేందర్ సంతోష్ బాబు ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.ప్రతిభ గణేశన్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 13:

సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు సోమవారం నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమాజంలో ఇటీవల కాలంలో హార్ట్ ఎటాక్ వల్ల చాలా మంది మరణిస్తున్నారని, హార్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే సిపిఆర్ చేయడం వల్ల మనిషి ప్రాణాలు కాపాడేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. సిపిఆర్ చేసేందుకు వైద్య రంగంలో ఎటువంటి అనుభవం అవసరం లేదని, సాధారణ మనుషులు కూడా సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గోల్డెన్ అవర్ లో సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడ గలుగుతామని అన్నారు. మనిషి ఎప్పుడైనా స్పృహ కోల్పోతే వెంటనే సిపిఆర్ చేయాలని కలెక్టర్ సూచించారు. సిపిఆర్ ఒక లైఫ్ స్కిల్ అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిప్యూటీ డిఎం. అండ్ హెచ్ఓ చందూ నాయక్, ప్రోగ్రాం అధికారి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు



# జర్నలిజం నూతన పాఠ్య ప్రణాళిక 2025-26 ఆమోదం!

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జర్నలిజం విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ బి ఓ ఎస్ సమావేశం సోమవారం గూగుల్ మీట్ ద్వారా నిర్వహించబడింది. ఈ సమావేశానికి విభాగాధిపతి డాక్టర్ ఆది రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో బి.ఏ. మొదటి సంవత్సరం ప్రథమ, ద్వితీయ సెమిస్టర్ 2025%-%26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్య ప్రణాళికను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మార్గదర్శకత్వంలో సరికొత్త సిలబస్ రూపకల్పన చేసి, సభ్యుల ఏకగ్రీవ ఆమోదం పొందింది.సమావేశంలో ఓస్మానియా విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ సతీష్, తెలంగాణ విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ శాంత, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుండి డాక్టర్ యాదగిరి, అలాగే శివకుమార్, సుధాకర్, డాక్టర్ పుల్లా రమేష్, హరికుమార్ తదితర బోర్డ్ సభ్యులు పాల్గొన్నారు.సిలబస్‌లో సమకాలీన మీడియా ధోరణులు, కొత్త కమ్యూనికేషన్ టెక్నాలజీలు, జర్నలిజం రంగంలో వస్తున్న మార్పులు ప్రతిబింబించబడినందుకు సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. విభాగాధిపతి డాక్టర్ ఆది రెడ్డి , సభ్యుల విలువైన సూచనలకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ కొత్త సిలబస్ విద్యార్థుల సృజనాత్మక ఆలోచన, వృత్తిపరమైన అవగాహనను పెంపొందిస్తుందని తెలిపారు.



# ఆర్ట్స్ కళాశాలలో వాటర్ కూలర్ ను ప్రారంభించిన విసి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 1979 -82 పూర్వ విద్యార్థులు 40 వేల విలువగల వాటర్ కూలర్ ను విద్యార్థుల త్రాగునీటి సౌకర్యార్థం బహుకరించిన వాటర్ కూలర్ ను కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేయూ రిజిస్టర్ ప్రొఫెసర్ రామచంద్రం, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, ప్రొఫెసర్ రాజేశం, రమణమూర్తి, దయాసాగర్, డేవిడ్, రమేష్, సుబ్రహ్మణ్యం, వేద ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# 40వ డివిజన్ లో గత మూడు రోజులుగా కార్పొరేషన్ నల్లాలు రాకపోవడంతో

డివిజన్ ప్రజలకు ట్యాంకర్ల ద్వారా నీళ్లు

అందిస్తున్న స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గత మూడు రోజుల నుండి నల్లాల ద్వారా మిషన్ భగీరథ నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున ప్రజలు కోరినచోట్ల మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ట్యాంకర్ల ద్వారా నీటిని పంపిణీ చేయడం జరుగుతుందని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లరవి అన్నారు సోమవారం రోజున కరీమాబాదులోని రామస్వామిగుడి ప్రక్కన గల ముస్లిం ఏరియాలో వాటర్ ట్యాంక్ ను తెప్పించి కార్పొరేటర్ మరుపల్లి రవిప్రజలకు పైపు ద్వారా నీటిని అందించినారు పైపులైన్లు ద్వారా నీటి పంపిణీకి అంతరాయం కలిగి నీరు రానప్పుడు కొన్ని ఏరియాలలో బోరింగులు వేయడానికి మహానగరపాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి కమిషనర్ చాహత్ బాజ్పాయి దృష్టికి తీసుకు వస్తానన్నారు డివిజన్లోని ఖరాబైన బోరింగ్ లు ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి గాని నా దృష్టికి గాని తీసుకువచ్చినట్లైతే సిబ్బందితో రిపేరు చేయిస్తామని ఆయన ప్రజలకు తెలియజేసినారు



# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ వన్నాల వెంకటరమణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఎస్వి కన్వెన్షన్, స్నేహ నగర్ - హనుమకొండలో ఆడెపు వెంకటేష్ బాబాయ్ కూతురు శ్రీసాయి లిఖిత - సాయిరాం వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ వారి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ , పరకాల నియోజకవర్గ కన్వీనర్ శ్రీ ముల్క ప్రసాద్ , 21 వ డివిజన్ నాయకుడు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# గోల్డ్ మెడల్ సాధించిన జీవాంజి దీప్తికి శుభాకాంక్షలు తెలియజేసిన

- ఎమ్మెల్యే నాగరాజు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామానికి చెందిన పారా అథ్లెట్ జీవాంజి దీప్తి ఆస్ట్రేలియా లోని బ్రిస్బేన్ వర్చుస్ వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2025 మూడు రోజులుగా జరుగుతున్న పోటీలో శనివారం రోజున క్వాలిఫైయింగ్ రౌండ్ పూర్తి చేయగా ఆదివారం జరిగిన ఫైనల్లో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా జీవాంజి దీప్తిని ఆమె కోచ్ ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు జీవాంజి దీప్తికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ దీప్తి మరిన్ని పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.






# గుండె చికిత్స చేసుకున్న పత్రిక విలేకరికి

వి ఏ కె ఫౌండేషన్ ద్వారా ఆర్థిక చేయూత

అందించిన డాక్టర్ వన్నాల వెంకట రమణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ 39 వ డివిజన్ కు చెందిన సాక్షి పత్రిక విలేకరి బుసరపు వెంకటేశ్వర్లు గత 3 నెలల క్రింద జూన్ నెలలలో గుండె చికిత్స స్టంట్ చేసుకున్న విషయం తెలుసుకుని వి ఏ కె ఫౌండేషన్ ద్వారా 12,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించిన వి ఏ కె ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ డాక్టర్ వన్నాల వెంకటరమణ సోదరుడు డాక్టర్ వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన వి ఏ కె సమైక్య ఫౌండేషన్ ద్వారా గత 16 సంవత్సరాల నుండి పేదల సహాయం కొరకు స్థాపించి, సుమారు 600 పై చిలుక కుటుంబాలకు వర్ధన్నపేట నియోజకవర్గం లోని పలు గ్రామాలలో నెలకు 10 కిలోల ఉచిత బియ్యం, ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, వారి కంటి చూపు కొరకు ఆపరేషన్లు చేయించడం జరిగింది. అంతేకాకుండా తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలు, పేద పిల్లలు చదువుల కొరకు ఆర్థిక సహాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ,అనారోగ్యం తో ఉన్న పేదవారికి వారి చికిత్స కొరకు ఆర్థిక సహాయం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.వారి వెంట ఖీలా వరంగల్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్ , కాశిబుగ్గ మండల అధ్యక్షులు అపురూప సాయి , బీజేపీ నాయకులు అంకాల జనార్ధన్ , ఇరుముల అరుణ్ , దోమల భవాని శంకర్ పాల్గొన్నారు.



# క్యాన్సర్ రహిత నగరంగా వరంగల్

ఉచిత మెగా వైద్య శిభిరం వికాస తరంగిణి ఆధ్వర్యంలో.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రతిమ హాస్పిటల్ స్థానిక హనంకొండ హరిత సర్కిల్ వికాస తరంగిణి కార్యాలయం లో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో 79 వ స్వాతంత్ర దినోత్సవం పరస్కరి%శీ%చుకొని ఉమ్మడి వరంగల్ నగరాన్ని క్యాన్సర్ రహిత నగరంగా మార్చాలనే సత్ సంకల్పం తో శ్రీ శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి వారి ఆశయం తో వికాస తరంగిణి ప్రతిమ హాస్పటల్ డాక్టర్స్ యజమాన్యం సంయుక్త ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్యము పై శ్రద్ద వహించాలని ప్రధమ చికిత్స తదితర పరీక్షలు పూర్తి ఉచితమని వరంగల్ జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ బచ్చు.రాధాకృష్ణ నర్సంపేట వికస తరంగిణి బృందం పాల్గొని కరపత్ర ఆవిష్కరణ చేశారు, మున్ముందు శ్రీ రాధాకృష్ణ మాట్లాడుతూ శ్రీ స్వామి వారి 69 వ తిరునక్షత్ర మహోత్సవం ఈ మాసం 22న ఉన్న సందర్భంగా భగవత్ సేవయే భాగవత సేవగా కుగ్రామాల్లోని హిందూ ఆలయాల అభివృద్ధి, అక్కడి ప్రజల సంస్కృతి ఆలయ దర్శనం పర్వదినాల్లో వేడుకలు అర్చక స్వామి ధర్మకర్తలతో గర్భాలయ విశిష్టత ఆగమ శాస్త్ర ప్రకారం అవసరమైతే పూజా విధానం నేర్పడం, ప్రజలచే ఆధ్యాత్మిక భజనలు, కోలాటాలు, పారాయణాలు, సెంట్రల్ కమిటీ వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో గ్రామాల్లోని ఆలయాల కీ నూతన ఓరవడి సృష్టించాలని వారికి అక్కడ ఒక జ్ఞాపిక ఇవ్వాలని స్వామి వారి సంకల్పం నెరవేర్చాలని ప్రతి హిందువు వారి వారి కులాన్ని గౌరవించుకోవాలని చెప్పారు, అనంతరం మంగళశశానాలతో కార్యక్రమం. ముగిసింది ఇట్టి కార్యక్రమం లో నర్సంపేట శాఖ వికాస తరంగిణి అధ్యక్షులు ఎంవీ. కృష్ణారావు, కార్యదర్శి రంగనాథ స్వామి కోశాధి కారి ఎం. రేణుక, సభ్యులు మల్యాల.వినయ్, రాజు కల్పన, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 80 ఫిర్యాదులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. స్వీకరించిన 80 అర్జీలలోఅధికంగా రెవెన్యూ 40, జిడబ్ల్యూఎం సి 6, హౌసింగ్ 4,డి ఆర్ డి ఓ 4, మిగతా 26 దరఖాస్తులు వివిధ శాఖల దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందిస్తూ, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులై వివిధ శాఖల్లో విధులు నిర్వర్తిస్తూతల్లిదండ్రుల పోషణ బాధ్యతలను విస్మరించారని వృద్ధులైన తల్లిదండ్రులు ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోగా, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి వారి పిల్లలకు చారవాణిలో సంభాషించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి గణపతి, ఆర్డీఓ ఉమారాణి, డిడబ్ల్యూ ఓ, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉర్సు నరకాసుర వధ ఉత్సవాలకు లక్ష రూపాయల విరాళం అందించిన

**మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు.**

పూర్వ కాలంలో జరిగిన యదార్థ సంఘటనలను నేటి తరానికి తెలియజేయడానికి దీపావళి పండుగ సందర్భంగా ఈనెల 19వ తారీఖున జరుగు నరకాసుర వద ఉత్సవంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మాజీ శాసన మండలి సభ్యులు కొండ మురళీధర్ రావు అన్నారు. నరకాసురవద ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో మాజీ శాసన మండలి సభ్యులకు పూల మొక్కను ఇచ్చి ఆహ్వాన పత్రికను అందజేసినారు మాజీ శాసన మండలి సభ్యులు కొండ మురళీధర్ రావు గారు మాట్లాడుతూ యథార్థ సంఘటనలను నేటి ప్రజలకు తెలియజేయడానికి కష్టపడుతున్న నరకాసుర వద ఉత్సవ కమిటీకి తాను శాయ శక్తుల సహాయ సహకారాలు అందిస్తానన్నారు దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ నరకాసుర వధ ఉత్సవ ఏర్పాట్లకు తగు చొరవ తీసుకొని సంబంధిత అధికారులకు పనులు జరుగటానికి తెలియజేస్తుందన్నారు. ఉత్సవ కమిటీ చేపట్టిన నరకాసురవధ ఉత్సవంలో నేను తప్పనిసరిగా పాల్గొంటానని. ఖర్చుల నిమిత్తం ఒక లక్ష రూపాయల నగదును విరాళంగా కొండా మురళీధర్ రావు కమిటీకి అందించారు. ఈ కార్యక్రమంలో నరకాసుర వధ ఉత్సవ కమిటీ ప్రతినిధులు కనుకుంట్ల రవి మరుపల్ల గౌతం ఆవునూరి రామ్మూర్తి దూడే బాల కొమురెల్లి వనం కుమార్ శెట్టి మోహన్ అన్న కుమారస్వామి టం టం నరసింహా ఆవునూరి ఐలేశం మరుపల్ల శివ గౌడ రామ్ కాట సతీష్ ద్రౌపతి సురేష్ లు ఉన్నారు.



# ట్రాన్స్ఫర్ స్టేషన్ ల పనితీరు మెరుగుపడాలి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.ఐసిసిసి కేంద్రాన్ని ఆకస్మికం గా సందర్శించిన కమిషనర్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ట్రాన్స్ఫర్ స్టేషన్ ల పనితీరు మెరుగుపడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో గల ఐసిసిసి కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికంగా సందర్శించి నగర పరిధి లోని ట్రాన్స్ఫర్ స్టేషన్ లలో కొనసాగుతున్న విధి నిర్వహణ ను ఐసిసిసి లో ఏర్పాటుచేసిన కెమెరాల ద్వారా పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు కమిషనర్ తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ పోతన నగర్ బాల సముద్రం లో గల ట్రాన్స్ఫర్ స్టేషన్ లకు అనుసంధానమైన కెమెరాలను ఆ ప్రాంతం లో కొనసాగుతున్న శానిటేషన్ నిర్వహణ విధానాన్ని స్క్రీన్ లపై పరిశీలించారు. ఈ సందర్భంగా చరవాణి ద్వారా సి ఎం హెచ్ ఓ, ఈ ఈ లతో కమిషనర్ మాట్లాడుతూ రెండు ట్రాన్స్ఫర్ స్టేషన్ లలో హుక్ లోడర్ల పని తీరు ఎలా ఉందని అవి సరిగా పని చేస్తున్నాయా? చెత్త తరలింపు వాహనాలు ఎక్కువ సమయం ట్రాన్స్ ఫర్ స్టేషన్ లలో ఎందుకు నిలిచి ఉంటున్నాయని అడిగి తెలుసుకుకొని సూచనలు చేస్తూ చెత్త తరలింపు ఆటో వాహనాలు చెత్త ను డంప్ చేసి వెళ్ళిపోయేలా చూడాలని రెండు ట్రాన్స్ ఫర్ స్టేషన్ లలో ఉన్న అన్ని హుక్ లోడర్లు సమర్థవంతం గా పని చేసేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఐ టి మేనేజర్ రమేష్, ఐసిసిసి ఇంచార్జ్ తేజస్వి, డిజిటల్ ఇంజనీర్ నవ్య, ఆపరేటర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేటలో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాస్తారోకో, నిరసన

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నర్సంపేట పట్టణంలో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బీసీ సంఘాల జేఏసీ నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ సంఘాల జేఏసీ నాయకులు, కుల సంఘాల సభ్యులతో కలిసి అమరవీరుల జంక్షన్ వద్ద రాస్తారోకో, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ బీసీ వ్యతిరేక అగ్ర కులాల చెందిన దుండగులు బీసీల హక్కులను కాలరాసే విధంగా హైకోర్టులో పిటిషన్ వేసి స్టే వచ్చేలా చేసినటువంటి అహంకార అగ్రకులాల నాయకుల వెకిలి చేష్టలను చూసి సమసమాజం సిగ్గుతో తలవంచుకునేలా ఉందని విమర్శించారు. ఒకవైపు ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం అమలవుతున్నా అగ్రవర్ణాలు కేవలం ఆరు శాతం కూడా లేని వారికి ఈడబ్ల్యూఎస్ ద్వారా 10 శాతం రిజర్వేషన్లను దొడ్డి దారిలో కట్టబెట్టడం ఎంత వరకు సమంజసం అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. బీసీ లు 63 శాతం ఉన్నా కేవలం 42 శాతానికి కూడా అంగీకరించి బీసీలు ఒక తాటి మీదికి వచ్చి తమకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు వస్తున్నాయని సంతోషపడే లోపే ఈ అగ్ర కులాల దుర్మార్గులు కుటిల బుద్ధితో బీసీ రిజర్వేషన్లను కాలరాసే విధంగా సుప్రీం కోర్టు మరియు హైకోర్టులో పిటిషన్లు వేసి మమ్మల్ని అన్యాయం చేస్తున్న వారికి త్వరలోనే తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైనదని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు బీసీల ఓట్లు అగ్రవర్ణ నాయకులకు వేయకుండా వాళ్ల డిపాజిట్లను గల్లంతు చేయడమే కాకుండా అగ్ర కులాల నాయకులను గల్లంతు చేసే వరకు నిద్ర పోయేదే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో



జరిగే 42 శాతం బీసీల రిజర్వేషన్లు సాధించుకునే వరకు ప్రతి ఒక్కరూ బీసీ సంఘాల జేఏసీ నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల జేఏసీ నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, కొల్లూరి లక్ష్మినారాయణ, చిలువేరు కొమ్మాలు, రుద్రారపు పైడి, మహాదేవుని జగదీష్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, ఐలోని శ్రీనివాస్, గాండ్ల సురేందర్ గొలనకొండ రవీందర్, గాండ్లోజు సురేందర్, శేర్ల శ్రీనివాస్, లక్కర్తి రమేష్ లతో పాటు కుల సంఘాలు పాల్గొన్నాయి.

# క్రీడల్లోనూ వెల్ఫేర్ విద్యార్థినుల ప్రభంజనం

**హ్యాండ్‌బాల్‌లో చాంపియన్ టైటిల్ కైవసం చేసుకున్న టీఎస్ డబ్ల్యూ ఆర్ డి సి వరంగల్ వెస్ట్ విద్యార్థునులు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాకతీయ యూనివర్సిటీ ఇంటర్‌కాలేజియేట్ టోర్నమెంట్ వుమెన్ 2025లో వెల్ఫేర్ విద్యార్థినులు తమ ప్రతిభను చాటారు. అక్టోబర్ 11 నుండి 13 వరకు బొల్లికుంటలోని వాగ్దేవి కాలేజీలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ, వరంగల్ వెస్ట్ విద్యార్థినులు హ్యాండ్‌బాల్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. జట్టు చూపిన సమన్వయం, క్రీడాస్ఫూర్తి, పట్టుదల విశేషంగా ప్రశంసలు అందుకుంది.విజేతలుగా నిలిచిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోలి శ్రీలత , సిబ్బంది అభినందించారు. మన విద్యార్థినులు విద్యలోనే కాకుండా క్రీడలలోనూ తమ ప్రతిభను చాటడం గర్వకారణం. ఈ విజయం వారికి మరింత ఆత్మవిశ్వాసం నింపుతుంది అని ప్రిన్సిపాల్ తెలిపారు.



# విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

**రోజుకు 2 సార్లు బయో మెట్రిక్ హాజరు నమోదు చేయాలి -ఇందిరా మహిళా డెయిరీ పని తీరుపై సమగ్ర రిపోరు -పెండింగ్ భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్13:**

కలెక్టరేట్లో పని చేసే వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తమ విధులను నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లో ఇందిరా డెయిరీ, జాతీయ రహదారులు, ఉద్యోగుల అటెండెన్స్ వంటి అంశాలపై అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కలెక్టరేట్ లో పని చేసే వివిధ శాఖల అధికారులు, సిబ్బంది 100 శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయాలని, ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండుసార్లు నమోదు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. సాయంత్రం హాజరు వేయకుండా వెళ్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా అధికారులకు తెలిపారు. 90 శాతం తగ్గకుండా ప్రతి డిపార్ట్మెంట్ అటెండెన్స్ నమోదు కావాలని అన్నారు. విధులకు సకాలంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది హాజరు కావాలని అన్నారు. ఫీల్డ్ విజిట్ వివరాలు ప్రతి కార్యాలయంలో కదలికల రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ సంబంధించి సమగ్ర రిపోర్టు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మధిర, ఎర్రుపాలెం మండలాల్లో చాలా తక్కువగా యావరేజ్ పాల ఉత్పత్తి జరుగుతుందని, దీనికి గల కారణాలను క్షేత్ర స్థాయిలో రివ్యూ చేయాలని కలెక్టర్ అదనపు కలెక్టర్ కు సూచించారు. మధిర ఔటర్ రింగ్ రోడ్డు, హై లెవల్ బ్రిడ్జి, జాతీయ రహదారి పనులకు సంబంధించి పెండింగ్ భూ సేకరణ పనులు నిరంతరం మానిటరింగ్ చేస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు జవాబు దారిగా గ్రీవెన్స్ సమస్యల పరిష్కారం

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్. ప్రజల నుండి వినతులు స్వీకరించిన కమిషనర.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రజలకు జవాబుదారిగా గ్రీవెన్స్ సమస్యల పరిష్కారం జరగాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకార కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భం గా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా. 1.ఇంజనీరింగ్.312.హెల్త్ సానిటేషన్.04 3.ప్రాపర్టీ టాక్స్ రెవెన్యూ.05 4.టౌన్ ప్లానింగ్.26 5.నీటి సరఫరా.04 మొత్తం = 70 ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎస్ ఈ సత్యనారాయణ, సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# హన్మకొండ జిల్లా కాంగ్రెస్ సంఘటన్ శ్రియన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఏఐసిసి ఆదేశానుసారం కాంగ్రెస్ సంఘటన్ శ్రియన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా నూతన డీసీసీ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐసిసి అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య , హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ , ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ పాల్గొన్నారు.హనుమకొండ జిల్లాలో ఉన్న అన్ని మండల ముఖ్య నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముఖ్య నాయకుల నుండి సూచనలు, అభిప్రాయాలు ఆసక్తి గల వారి నుండి దరఖాస్తులు సేకరించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్, ఇవి శ్రీనివాస్ రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు,జక్కుల రవీందర్ యాదవ్,విజయ శ్రీ ,పోతుల శ్రీమాన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ,జిల్లా విభాగాల అధ్యక్షులు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక భాగంగా షేక్‌పేట్ డివిజన్‌లో బిఆర్ఎస్ శ్రేణుల భారీ ప్రచారం

## మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ కీలక పాత్ర.

నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉపఎన్నికల పోరులో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ తమ ప్రచారాన్ని వేగవంతం చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో, పార్టీ అభ్యర్థిని గెలిపించే లక్ష్యంతో ఈ రోజు (సోమవారం) షేక్‌పేట్ డివిజన్లో భారీ ఎత్తున ప్రచారం నిర్వహించింది. డివిజన్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రత్యేకంగా పాల్గొని శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. ముఖ్య నాయకత్వంతో విస్తృత ఈ ప్రచార కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి ఎల్లారెడ్డి గారితో పాటు, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఇమ్రాన్, రాజు పటేల్ మరియు లింగంపేట్ ప్రాంతానికి చెందిన ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మరియు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు ఉదయం నుంచే షేక్‌పేట్ డివిజన్‌లోని ప్రధాన రహదారులు, ఇరుకు సందులు మరియు నివాస ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేస్తూ, ఆయన సతీమణి మరియు బి ఆర్ ఎస్ పార్టీఅభ్యర్థి మాగంటి సునీత ని గెలిపిస్తేనే నియోజకవర్గ అభివృద్ధి కొనసాగుతుందని నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను, ముఖ్యంగా తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి అంశాలను ప్రజలకు వివరించారు. గోపీనాథ్ చేసిన సేవలకు గుర్తింపుగా సునీత కి ఓటు వేయాలని కోరారు. ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు: ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన కీలక హామీలను (ఉదాహరణకు, ఆరు గ్యారెంటీలు) అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని జాజాల సురేందర్ విమర్శించారు. యువ నాయకులు ఇమ్రాన్ మరియు రాజు పటేల్ తమ ప్రచారంలో స్థానిక యువతను, తొలిసారి ఓటు వేసేవారిని లక్ష్యంగా చేసుకుని, నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య మరియు మౌలిక సదుపాయాల మెరుగుదల గురించి మాట్లాడారు. జాజాల సురేందర్ కార్యకర్తలను, స్థానిక నాయకులను సమన్వయం





చేసుకుంటూ, డివిజన్‌లోని ప్రతి బూత్ పరిధిలో పర్యటించారు. ముఖ్యంగా మైనారిటీ మరియు బడుగు బలహీన వర్గాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలపై దృష్టి సారించి, బిఆర్ఎస్ పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ఎంబిబిఎస్ లో సీటు సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం

## 3 వసారి పట్టు విడవకుండా సీటు సాధించడం గర్వకారణం

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజుపల్లి గ్రామానికి చెందిన లింగాల శంకర్ మొదటి కూతురు ఉనిక్యా తన అంకితభావంతో మూడోసారి ఎంబిబిఎస్ లో సీటు సాధించడం తో తమ ఊరికే గర్వకారణమని, పట్టు సడలకుండా తన లక్ష్యాన్ని చేరుకోవడం అభినందనీయమని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు ఈ సందర్భంగా ఆమెను గ్రామస్తులు అందరం కలిసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో 1, 2 వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్ల సతీష్ రెడ్డి గుడిసె అనిల్ కుమార్ అయిత వెంకటేష్ విక్కుర్తి సాయిబాబ గుడిసె క్రాంతి గుడిసె రమేష్ లింగాల మనోజ్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# చెస్ పోటీలు ఎస్జిఎఫ్ గేమ్స్ మండల స్థాయి అండర్ 14 అండర్ 17 గేమ్స్ లో వాగ్దేవి స్కూల్ విద్యార్థులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో చెస్ పోటీలు ఎస్జిఎఫ్ గేమ్స్ మండల స్థాయి అండర్ 14 అండర్ 17 గేమ్స్ నిర్వహించగా అందులో 15 స్కూల్లో పాల్గొన్నాయి. ఇందులో వాగ్దేవి పాఠశాలకు చెందిన విద్యార్థులు అండర్ 17 విభాగంలో ప్రథమ బహుమతి సాయి శ్రీగన్ (పదవ తరగతి) ద్వితీయ బహుమతి బి వైష్ణవి (పదవ తరగతి) అండర్ 14 విభాగంలో ప్రథమ బహుమతులు పొందిన సాయి శ్రీ రాజ్ ( ఆరవ తరగతి) శ్రీ హాస్య (పదో తరగతి) బహుమతులు పొంది జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది ఈ విద్యార్థుల్ని వాగ్దేవి ప్రిన్సిపల్ జి. పరశురాం కరస్పాండెంట్స్ సిహెచ్. రామకృష్ణ కె.శ్రీనివాస చారి బి శ్రీనివాస నాయక్ పిఈటి దొబ్బల మహేష్ ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది క్రికెట్ టోర్నమెంట్ విభాగంలో జిల్లాస్థాయి ఎస్జిఎఫ్ క్రికెట్ టోర్నమెంట్ విభాగంలో వాగ్దేవి కి చెందిన విద్యార్థులు చక్కటి ప్రతిభను కనబరిచారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఎంపిక కావడం జరిగింది వీరిని ప్రిన్సిపల్ జి. పరశురాం కరస్పాండెంట్స్ సిహెచ్ రామకృష్ణ కె శ్రీనివాస చారి బి.శ్రీనివాస్ నాయక్ పిఈటి దొబ్బల మహేష్ ఉపాధ్యాయ బృందం శివ సుధాన్వి కార్తీక్ లు పాల్గొన్నారు అభినందించడం జరిగింది






# బీసీలకు 42 రిజర్వేషన్లు పైన కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంది

## - నాగిరెడ్డిపేట మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్

నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది



ఎల్లారెడ్డి నియోజకవర్గ నాగిరెడ్డి పెట్ లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై నాగిరెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ బలంగా స్పందించారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ పూర్తి చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని ఆయన ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సామాజిక న్యాయానికి మరియు అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని శ్రీధర్ గౌడ్ పేర్కొన్నారు. 42% రిజర్వేషన్లపై నిబద్ధతతో బీసీల జనాభాకు అనుగుణంగా వారికి తగిన రాజకీయ ప్రాతినిధ్యాన్ని కల్పించాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. చిత్తశుద్ధికి నిదర్శనం: "కేవలం హామీలు ఇవ్వడం కాదు, అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో (%+ూ% 9) జారీ చేసింది. ఇదే కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది. బీసీల అభివృద్ధి విషయంలో రాజీ పడబోమని ఈ చర్య నిరూపించింది," అని శ్రీధర్ గౌడ్ స్పష్టం చేశారు. న్యాయ పోరాటంపై విశ్వాసం హైకోర్టు తాత్కాలికంగా స్టే విధించినంత మాత్రాన కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు వేయదని, బీసీలకు న్యాయం జరిగే వరకు సుప్రీంకోర్టు వరకు పోరాటం చేస్తుందని ఆయన వెల్లడించారు. ఈ న్యాయ పోరాటంలో కాంగ్రెస్ పార్టీకి తప్పకుండా విజయం దక్కుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రతిపక్షాల విమర్శలు అవాస్తవం బీసీ రిజర్వేషన్ల అంశంలో ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు కేవలం రాజకీయం కోసమేనని, బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న పార్టీ కాంగ్రెస్సేనని ఆయన బలంగా చెప్పారు.

# బాధితుల కుటుంబాలను పరమర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

## - ఏనుగు మనోహర్ రెడ్డి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజక వర్గంలోని వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో మరణించిన బూర భాగ్యమ్మ నక్క చంద్రయ్య కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ సర్పంచ్ చెన్నమనేని స్వయంప్రభ, బూర బాబు గ్రామశాఖ అధ్యక్షుడు సతీష్,రాజవ్వ, పరుశరామ్ రవికుమార్ శేఖర్, మధు వెంకటసాయి సురేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





# అన్వర్ ఖాన్ కుమారులు ఫర్హాన్ ఖాన్, అర్మాన్ ఖాన్‌లకు అప్రిసియేషన్ సర్టిఫికెట్లు

## ఎంప్లాయిస్ జేఏసీ ఛైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో

కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:

ప్రపంచ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెన్నై తమిళనాడులో జరిగిన బోధి వరల్డ్ రికార్డ్ అధికారిక ప్రయత్నంలో పాల్గొని అప్రిసియేషన్ సర్టిఫికేట్ అందుకున్న అన్వర్ ఖాన్, ఆయన కుమారులు ఫర్హాన్ ఖాన్, అర్మాన్ ఖాన్‌లను టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ ఛైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. అన్వర్ ఖాన్ తన కుటుంబ సభ్యులను కరాటేలో ప్రావీణ్యం సాధించేలా తీర్చిదిద్దడమే కాకుండా, పేద విద్యార్థులకు స్వీయ రక్షణతో పాటు ఆత్మస్థైర్యం పెంపొందించే శిక్షణ అందిస్తూ కరీంనగర్‌కు గౌరవం తెచ్చారని ఆయన పేర్కొన్నారు. కరాటే క్రీడలు పిల్లల్లో మనోధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించి జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే శక్తినిస్తాయని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఓటమి వచ్చినప్పుడు ఎలా గెలవాలో, పడిపోయినప్పుడు ఎలా లేవాలో నేర్పే క్రీడ కరాటే అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సర్దార్ హరేమేందర్ సింగ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ రాజు, కోటేష్, మల్లేశం తదితర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.



# మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి

ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ లో పని చేస్తున్న ఐటీ ఉద్యోగి, నాగిరెడ్డి పేట్ మండలం, వాడి గ్రామానికి చెందిన ప్రసాద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాడి గ్రామ అధ్యక్షులు పర్వతరావు, చినూర్ గ్రామ అధ్యక్షులు గంపల వెంకన్న, గొల్లింగల గ్రామ అధ్యక్షులు చీకోటి లింగం , కోఆర్డినేషన్ సభ్యులు మహేశ్వర్ రెడ్డి , మేకల కృష్ణయ్య, ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆరిఫ్, వాడి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నె వెంకటి, పుట్టి నరసింహులు, పచ్చుంటి చందర్, పుట్టి కుమార్ మలుగు కృష్ణయ్య, అల్లూరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ၊ ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో నాగిరెడ్డి పేట్ మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చూసి ఆకర్షితులమయ్యాం. ప్రజల కోసం నిజమైన సేవ చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరాం అని తెలిపారు..



# ఎల్బీ నగర్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కి అభినందనలు తెలిపిన

## టి పి సి సి ప్రధాన కార్యదర్శి,

నీలగిరి వార్త

అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఎల్బీ నగర్ నియోజకవర్గం కి యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా నియమితులైన సంజు గౌడ్ ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు ఆఫీస్ లో కలిసారు. ఆ సందర్భం గా ఉప్పల 7శ్రీనివాస్ గుప్త గారు శుభకాంక్షలు తెలిపి సన్మానం చేసి అలానే పార్టీ కి మరింత బాగా పని చేసి ఎల్బీ నగర్ యువతను బలోపేతం చెయ్యాలి అని కొరారు. ఈ కార్యక్రమం లో లోకేష్,మాణిక్ సాయి, హర్షిత్, సుమన్, మరియు ఇతరులు పాల్గొన్నారు.







## రాజన్న ఆలయం ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు...

రాజన్న ఆలయ అబివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను బీజేపీ దహనం చేయడం పై మండిపాటు...

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వేములవాడ రాజన్న ఆలయంపై రాజకీయం చేయవద్దు రాజన్న ఆలయ అభివృద్ధిని అడ్డుకోవద్దని అడ్డుకుంటే చరిత్ర లో మిగిలిపోతారని బీజేపీ నాయకులకు కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక ఆలయాన్ని రాజకీయ వేదికగా మార్చవద్దు రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తే ఎందుకు బీజేపీ నాయకులు తట్టుకుంటలేరు ఆభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో భక్తులకు దర్శనం ఎలా సాధ్యం ఎవరు అడ్డుపడిన ఆలయ అభివృద్ధి మాత్రం నిలిపే ప్రసక్తే లేదు హిందూ ధర్మం అనే గొప్పగా చెప్పుకునే వారు హిందూ దేవాలయం అభివృద్ధి చెందితే వారికి బాధ ఏంది బీసీ నాయకుడు రాజన్న ఆలయం ను అభివృద్ధి చేస్తే మీకు నచ్చుడం లేదా పదేళ్లుగా బీజేపీ, బిఆర్ఎస్ రెండు ప్రభుత్వాలు రాజన్న గుడి నీ ఎందుకు అభివృద్ధి చేయలేక పోయారు. మా ప్రభుత్వం మీకు మింగుడు పడడం లేదు అని కాంగ్రెస్ నాయకులు అన్నారు




## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల ఆధ్యాత్మిక ధార్మిక ప్రచార కార్యక్రమాలు...

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆధ్యాత్మిక ధార్మిక ప్రచార కార్యక్రమంలో భాగంగా అశోక్ నగర్ మాజీ కార్పొరేటర్ బ్రహ్మశ్రీ వెంకటరమణ ఉమారాణి స్వగృహమున శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి"పూజ-సత్సంగం-భజన" కార్యక్రమంను ఘనంగా నిర్వహించడం జరిగినది. విశ్వబ్రాహ్మణ వేద పండితులు బ్ర!!శ్రీ!! యాష్వాడ రాకేష్ శర్మ పూజా కార్యక్రమం నిర్వహించి, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి రచించిన కాళికాంబ సప్తశతకం గూర్చి బోధించారు. గురుస్వాములు బ్రహ్మశ్రీ సిరికొండ సత్యనారాయణ కాలజ్ఞాన ప్రవచనములు తెలియజేశారు. ముఖ్యఅతిథి నర్సింగరావు గురు స్వామి మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారు సబ్బండ జాతుల గురువుగా అభివర్ణిస్తూ, వారి కాలజ్ఞానాన్ని , స్వామివారి రచించిన రచనలను, తత్వ బోధనలను వివరించారు. ప్రచార సమితి సభ్యులు , స్వామివారి భక్తులు స్వామివారి చూర్ణిక చదువుతూ,, భజనలు చేయగా, స్వామివారికి నైవేద్యం నివేదన చేసిన తదనంతరం మహిళా మణులు కర్పూర మంగళహారతులు స్వామి వారికి అందించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఇట్టి కార్యక్రమంలో శ్రీరామోజు రవీంద్ర చారి, అనసూరి రమేష్, గజ్జెల హరిహరాచార్యులు, తిప్పారం శ్రీనివాస్, కదుకూరు రమేష్, శ్రీమంతుల బ్రహ్మయ్య, శ్రీమంతుల సదాశ్రీ, దేన్నానోజ బ్రహ్మచారి, గొట్టిముక్కల మహేష్, గోపి కట్ట పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పేరిట దర్శనాలు మూసివేస్తే సహించేది లేదు

వేములవాడ రాజన్న దర్శనాలపై స్పష్టత ఇవ్వండి

బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్

బిజెపి ఎప్పుడు కూడా ఆలయాల అభివృద్ధికి వ్యతిరేకం కాదు

ప్రత్యేక సమయాన్ని కేటాయించి దైవదర్శనానికి వీలు కల్పించండి

అభివృద్ధి పేరిట దర్శనాలు మూసివేస్తే సహించేది లేదు

కేంద్ర మంత్రి బండి సంజయ్ సారధ్యంలో పంచలు కట్టుకొని గుడి తలుపులు తెరుస్తాం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల దర్శనాలపై అధికారులు ప్రభుత్వ పెద్దలు సరైన స్పష్టత ఇవ్వాలని వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఒకవైపు అలయంలోనే దర్శనాలు ఉంటాయని మరోవైపు, భీమన్న ఆలయంలో దర్శనాలు ఏర్పాటు చేశామని భక్తులను ఇటు, ప్రజలను అటు గందరగోళానికి సృష్టిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదంటూ ఆయన మండిపడ్డారు. దేశంలో ఆలయ పునర్నిర్మానాలు చేపట్టినప్పుడు ఎక్కడ కూడా భక్తులకు దైవ దర్శనాలు నిలిపి వేయలేదని ఒకసారి వాటిని పరిగణలోకి తీసుకొని రాజన్న దర్శనానికి ప్రత్యేక సమయాన్ని కేటాయించాలని అయన సూచించారు. ఒకవేళ రాజన్న గర్భగుడిలో దైవ దర్శనాలు నిలిపివేస్తే కేంద్రమంత్రి బండి సంజయ్ సారధ్యంలో వేలాది మంది హిందూ సోదరులతో కలిసి పంచలు కట్టుకొని రాజన్న ఆలయ గుడి తలుపులు తెరిచి దైవ దర్శనాన్ని కల్పిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రేణికింది అశోక్ బిల్లా కృష్ణ రేగుల శ్రీకాంత్ నామాల శేఖర్ మామిళ్ళ లక్ష్మీరాజం అన్నం నరసయ్య గుడిసె మనోజ్ తడక రాజు కోలఅన్నం నరసయ్య గుడిసె మనోజ్ తడక రాజు కోల దన్ను బిజెపి కార్యకర్త బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## రాజన్న దర్శనాలపై ఆలయ ఈఓ కు వినతిపత్రం అందించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులు కొనసాగిస్తూనే ఆలయ పరిసరాల్లోనే భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించాలని కోరుతూ బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆలయ ఈఓకు వినతి పత్రం సమర్పించారు. దక్షిణ కాశీగా పేరొందిన రాజన్న ఆలయంలో అభివృద్ధి పేరుతో భక్తులకు దర్శనాన్ని నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాత్రికి రాత్రే తీసుకున్న నిర్ణయం కోట్లాది మంది భక్తులను తీవ్ర నిరాశకు గురిచేస్తోందని ఆయన అన్నారు. రాజన్నను దర్శించుకోకుండా భీమన్న వద్దకు వెళ్లాలని చెప్పడం భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే అని, దర్శన భాగ్యం లేకుంటే ఆలయ శక్తి తగ్గుతుందనే ఆందోళన భక్తుల్లో ఉందని తెలిపారు. బీజేపీ ఆలయ అభివృద్ధికి వ్యతిరేకం కాదని భక్తుల మనోభావాలను పరిగణలోకి తీసుకుని దర్శనం కల్పిస్తూనే సమాంతరంగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నదే జిల్లా శాఖ డిమాండ్ అని స్పష్టం చేశారు. కాశీ విశ్వనాథ్, కేదార్‌నాథ్ అయోధ్య రామ మందిరం శబరిమల వంటి ప్రసిద్ధ ఆలయాల పునర్నిర్మాణ సమయంలో దర్శనాలు కొనసాగించారని, యాదాద్రిలో సైతం బాలాలయం ఏర్పాటు చేసి భక్తులను దూరం చేయలేదనే చారిత్రక సాక్ష్యాలను ఆయన గుర్తు చేశారు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క వేములవాడలో మాత్రమే దర్శనాన్ని నిషేధించడం సరికాదన్నారు. రాబోయే దీపావళి సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో భక్తులు రాజన్న దర్శనానికి వస్తారని మూలవిరాట్టును దర్శించుకునే అవకాశం లేకుండా నిషేధించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు అభివృద్ధి పేరుతో రాజన్న దర్శనాన్ని నిలిపివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై హిందూ సమాజం ఆగ్రహంతో ఉందని, ఇతర ఆలయాల అభివృద్ధిలో అనుసరించిన సాంప్రదాయాలనే ఇక్కడ కూడా అమలు చేయాలని బీజేపీ కోరుతోందని అన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, రాజరాజేశ్వర స్వామి దర్శన భాగ్యాన్ని కల్పించి భక్తుల మనోభావాలను గౌరవించాలని విజప్తి చేశారు లేనిపక్షంలో భక్తుల మనోభావాలకు అనుగుణంగా బీజేపీ ఉద్యమిస్తుందని జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని గోపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు బర్కం లక్ష్మి బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఒక సేవా తత్పరుని విజయ గాధ: రాజు మడిపడిగే

నీలగిరి వార్త:ది

నిరుపేద కుటుంబంలో జన్మించి, అత్యంత నిరాడంబరమైన నేపథ్యం నుంచి ప్రయాణం ప్రారంభించి, నేడు దక్షిణ భారతదేశంలో తిరుగులేని వ్యాపార శక్తిగా ఎదిగిన నాయకుని విజయగాథ ఎంతో మందికి స్ఫూర్తిదాయకం. ఆయనే వి బి జి గ్రూప్, ఎం ఎం ఎన్ గ్రూప్ ఫౌండర్ మరియు వాసవి గోల్డెన్ డైమండ్స్ అధినేత మడిపెడిగేరాజు నిజామాబాద్‌లో ఆరంభం %-% ఒక సామాన్య ప్రస్థానంమడి పెడిగేరాజు ప్రయాణం నిజామాబాద్ జిల్లాలో ఒక సాధారణ కుటుంబంలో ప్రారంభమైంది. ఆర్థిక ఇబ్బందులు, కనీస వనరులు లేని ఆ రోజుల్లోనే ఆయనలో అసాధారణమైన పట్టుదల, వ్యాపార దక్షత ఉండేవి. సాంకేతికతను తన వ్యాపార వృద్ధికి వాడుకోవడంలో ఆయన చూపిన దార్శనికత అసాధారణం. వాట్సాప్ నుండి వ్యాపార వేదిక వరకు:తన వ్యాపార ప్రస్థానంలో రాజు తీసుకున్న వినూత్న నిర్ణయాలలో ఒకటి, సామాజిక మాధ్యమాన్ని వ్యాపార వృద్ధికి ఉపయోగించుకోవడం. కేవలం ఒక సాధారణ వాట్సాప్ గ్రూప్‌ను ప్రారంభించి, దానిని నమ్మకమైన కస్టమర్‌లతో కూడిన బలమైన బిజినెస్ గ్రూప్‌గా మార్చారు. ఈ చిన్న అడుగు, ఆయన వ్యాపార విస్తరణలో ఒక కీలక మలుపుగా మారింది. వినియోగదారులతో నేరుగా అనుసంధానం కావడానికి, వారి అభిప్రాయాలు తెలుసుకోవడానికి ఈ డిజిటల్ వేదికను సమర్థవంతంగా వినియోగించుకున్నారు. అంచెలంచెలుగా వ్యాపార సామ్రాజ్యం:రాజు వ్యాపార సూత్రాలు, వినియోగదారుల పట్ల చిత్తశుద్ధి, మరియు వినూత్న విధానాల కలయికతో ఆయన తన వ్యాపారాలను అంచలంచెలుగా విస్తరించారు. ఆయన స్థాపించిన వి బి జి గ్రూప్ మరియు ఎం ఎం ఎన్ గ్రూప్ నేడు దక్షిణ భారతదేశంలో స్థిరమైన, నమ్మకమైన సంస్థలుగా పేరుగాంచాయి. వాసవి గోల్డెన్ డైమండ్స్‌తో కిరీటం :ముఖ్యంగా, వాసవి గోల్డెన్ డైమండ్స్ అధినేతగా ఆయన వజ్రాలు, బంగారు ఆభరణాల రంగంలో తనదైన ముద్ర వేశారు. నాణ్యత, పారదర్శకత మరియు కస్టమర్ సంతృప్తిని ప్రధానాంశాలుగా చేసుకుని, ఆభరణాల వ్యాపారంలో ఒక 'తిరుగులేని వ్యాపార శక్తి'గా ఎదిగారు. దక్కన్ ప్రాంతంలో వ్యాపారంలో ఒక బ్రాండ్‌గా ఎదగడం ద్వారా, మడి పెడిగే రాజు గారు కేవలం వ్యాపార వేత్తగానే కాక, వేలాది మందికి ఉపాధి కల్పించే ఒక నిబద్ధత గల నాయకుడిగా నిలి చారు. ఆయన ప్రయాణం నిరూపించేది ఒక్కటే: బలమైన ఆత్మవిశ్వాసం, కష్టపడే తత్వం, మరియు సరైన సాంకేతికతను వాడుకునే తెలివి తేటలు ఉంటే... ఒక సామాన్య నేపథ్యం నుండి కూడా అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చు. ఆయన విజయగాథ నేటి యువ పారిశ్రామికవేత్తలకు ఒక చక్కని మార్గదర్శకం. అంతేకాకుండా పేద లకు అన్నదాన కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తాడు. బసవతారకం ఆసుపత్రి దగ్గర ఎప్పుడు వేల సంఖ్యలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు సేవా కార్యక్రమాల్లో కూడా పదిమందికి స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తున్నారు



## ప్రభుత్వం ఇచ్చిన బలహీనమైన జీవో 9 పై, హైకోర్టు 'స్టే'తో 14న బందుకు ఇచ్చిన పిలుపు18 కి బీసీ జేఏసి వాయిదా

పార్లమెంట్లో రాహుల్ గాంధీ బండి సంజయ్ కిషన్ రెడ్డిలు రిజర్వేషన్ల పైన బీసీ బిడ్డల్లో కోర్టు'స్టే'తో నిరాశ, నిస్పృహ మాట్లాడరెందుకు

అఖిలపక్ష భేటీతో,బీసీ జేఏసితో "రిజర్వేషన్ల సాధన సమితి" పేరిట కమిటీ ఏర్పాటుకై సిఎం.కు విజ్ఞప్తి బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్-ఉత్తర తెలంగాణ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజున సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేస్తున్నందున, బీసీ సాధికారిత సంఘం స్వాగతిస్తుందని,స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీఓ 9నీ జారీ చేసి,ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేయడంతో,బీసీ వ్యతిరేకులు కుట్రలు,కుతంత్రాలు పన్ని,42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుటకు జారీ చేసిన జీవో 9 చెల్లదని హైకోర్టులో కేసు వేయగా,రెండు రోజులు విచారణ జరిపిన న్యాయమూర్తులు ఎన్నికల ప్రక్రియ నిమిత్తం జారీ చేసిన9,41,42 జీవోలు చెల్లదని' స్టే 'ఇచ్చిన నేపథ్యంలో,న్యాయనిపుణుల సూచనల మేరకు సుప్రీం కోర్టులో నేడు పిటిషన్ దాఖలుకు నిర్ణయం తీసుకోవడంతో బీసీ వర్గాల్లో మళ్లీ ఏమి జరుగునోనన్న చర్చ ప్రారంభమైందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు పంచాయతీ రాజ్ 2018 చట్టాన్ని,పురపాలక చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ తీసీ గవర్నర్ ఆమోదంకై పంపిన ఆర్డినెన్స్ బిల్లులు పెండింగ్లో ఉండడంతో చివరగా సుప్రీం కోర్టు 50 శాతం రిజర్వేషన్లు ఎన్నికలకు షెడ్యూల్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో బీసీ వ్యతిరేకులు జీవో 9 చట్ట విరుద్ధమని కోర్టు ద్వార స్టే ఇప్పించడంతో ఎన్నికలు నిలిచిపోయి బీసీ వర్గాల్లో తీవ్ర నిరాశ నిస్పృహ ఏర్పడిందని నరేందర్ అన్నారు. హైకోర్టు 42 శాతం రిజర్వేషన్లపై స్టే విధించడంతో,నేడు రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయనున్నందున మళ్ళీ బీసీ వర్గాల్లో ఉత్కంఠ ప్రారంభమైందని రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు ఎలా స్పందిస్తుందోనని బీసీ వర్గాల్లో ఆలోచన మొదలైందని న్యాయపోరాటం కోర్టుల్లో చేస్తూనే కేంద్రంతో రాజకీయ పోరాటం చేయాలని అఖిలపక్ష భేటీ బీసీ జేఏసి భేటీ ఏర్పాటు చేసి "రిజర్వేషన్ల సాధన సమితి"పేరిట కమిటీ ఏర్పాటు చేయాలని సిఎం.రేవంత్ రెడ్డికి నరేందర్ విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్లో రాహుల్ గాంధీ,బండి సంజయ్, కిషన్ రెడ్డిలు మాట్లాడ రేందుకని,రాష్ట్ర అసెంబ్లీలో 'సై' అని కేంద్రంలో 'నై అనడం విడ్డూరంగా ఉందని,బీసీ వ్యతిరేకులు బీసీలపై పగబట్టి కోర్టును ఆశ్రయించి 42 శాతం బీసీ రిజర్వేషన్లపై' స్టే తెచ్చి బీసీ బిడ్డల నోటికాడి ముద్దను ఎగగొట్టారని అందుకు నిరసనగా బీసీ రిజర్వేషన్ల సాధనకై ఈ నెల 18 న రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ బందుకు పిలుపు నివ్వడం జరిగిందని నరేందర్ అన్నారు.



## విధుల్లో క్రమశిక్షణ, సమయపాలన పాటించాలి

- ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

పోలీసు సిబ్బంది నిబద్ధతో పాటు విధుల్లో సమయపాలన పాటించాలని ఎస్పీ రాజేష్? చంద్ర పేర్కొన్నారు. బీబీపేట పోలీస్?స్టేషన్?ను సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. బీబీపేట్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్?స్టేషన్ పరిసర ప్రాంతాలు, సిబ్బంది బ్యారక్ పరిశీలించి, శుభ్రతను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రోల్?కాల్‌ను పరిశీలించి, సిబ్బంది హాజరు వివరాలను తెలుసుకున్నారు. మానవ వనరుల సమర్థ వినియోగం, రోల్ కాల్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దర్యాప్తు ప్రక్రియలో కానిస్టేబుళ్ల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రతి కేసును నిజాయితీతో, నైపుణ్యంతో, సమగ్రంగా విచారించి ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రతి పోలీస్ అధికారిపై ఉందన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, ఫిర్యాదులపై వేగంగా స్పందించి తక్షణమే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవడం ద్వారా మెరుగైన పోలీసింగ్ సాధ్యమవుతుందని తెలిపారు. బ్లూ కోల్ట్స్ పెట్రో కార్ విధుల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద చర్యలపై వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. అనుమానితుల ప్రతి కదలికపై నిఘా పెట్టాలని, నేరాల అదుపునకు పటిష్టమైన గస్తీ%-%పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, వీపీవోలు తమకు కేటాయించిన గ్రామాలను తరచూ సందర్శిస్తూ, సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల రక్షణే ధ్యేయంగా భావిస్తూ విధుల్లో నిబద్ధత చూపాలన్నారు. డయల్ 100 ద్వారా అందే ఫిర్యాదులపై వేగంగా, సమర్థవంతంగా స్పందిస్తూ ప్రజలకు విశ్వాసం కలిగించేలా వ్యవహరించాలని అధికారులకు, సిబ్బందికి ఎస్పీ సూచించారు. నేరాలను ఛేదించడానికి కీలకంగా ఉపయోగపడే సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. ఎస్పీ వెంట కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి, ఎస్సై ప్రభాకర్, సిబ్బంది ఉన్నారు.



# కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తారా

## అభివృద్ధి పేరుతో రాజన్నను దూరం చేస్తారా

## ఆలయ అభివృద్ధికి బీజేపీ వ్యతిరేకం కానేకాదు.

## బీజేపీ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దక్షిణ కాశీ గా పేరొందిన వేములవాడ రాజరాజేశ్వరస్వామి కోట్లాది ప్రజల ఇలవేల్పు.కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం మన వేములవాడ రాజన్న. కోడె మొక్కులకు పరవశించే పార్వతీ పరమేశ్వరులు దేశం నలుమూలల నుండి వేలాది మంది భక్తులు దర్శించుకునే పుణ్యధామం ఎములాడ. ఎక్కువ మంది భక్తులు సందర్శించే దివ్య ధామంగా కేంద్ర ప్రభుత్వం చే గుర్తింపు.ఇంతటి మహిమాన్విత క్షేత్రాన్ని అభివృద్ధి పనుల పేరుతో భక్తులకు దూరం చేయాలని రాజన్నను దర్శించు కుందామని వస్తే భీమన్న వద్దకు వెళ్లాలని చెప్పడం కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీయడం కాదా? రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది భారతీయ జనతా పార్టీ రాజన్న ఆలయ అభివృద్ధికి వ్యతిరేకం కానేకాదు. అవసరమైతే రాజన్న క్షేత్రంలోనే ఆగమశాస్త్రం ప్రకారం శాస్త్రోక్తంగా బాలాలయాన్ని ప్రాణప్రతిష్ట చేసి భక్తులకు దర్శనం కల్పించాలి. అభివృద్ధిని అడ్డుకుంటున్నారని దుష్ప్రచారం చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ఆలయాన్ని అక్కడి ప్రభుత్వం 2019లో పునర్నిర్మాణ పనులను ప్రారంభించి రెండేళ్లలో పూర్తి చేసింది. వందల కోట్లు ఖర్చు పెట్టి అత్యద్భుతంగా అలయ రూపు రేఖలను మార్చింది. 2013లో వర్షాలు, వరదలవల్ల సంభవించిన విపత్తు అనంతరం ఉత్తరాఖండ్ లోని ప్రసిద్ధమైన కేదార్‌నాథ్ ఆలయాన్ని వందల కోట్లు వెచ్చించి పునరుద్ధరణ పనులు చేపట్టారు. యాత్రా సీజన్ నాటికి యధావిధిగా భక్తులకు దర్శనం, సేవలు కల్పించారు.అయోధ్య రామ మందిర నిర్మాణం సమయంలోనూ భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తూనే మరోవైపు అత్యద్భుతంగా శ్రీ రామ జన్మభూమి మందిరాన్ని నిర్మించిన చరిత్ర మన కళ్లముందే కన్పిస్తోంది. శబరిమల యాత్రాలో కోట్లాది మంది భక్తులు అయ్యప్పను దర్శించుకుంటారు. అక్కడ కూడా యాత్రా సీజన్ లో ఎన్నడూ భక్తుల దర్శనానికి ఆటంకం కలిగించలేదు. మధురైలోని మీనాక్షి అమ్మవారి ఆలయంతోపాటు కాణీపాకం ఆలయ పునర్నిర్మాణ పనుల సమయంలోనూ భక్తులకు దర్శనలను నిషేధించలేదు యాదాద్రి ఆలయం 6 ఏళ్లకుపైగా పునర్నిర్మాణ పనులు చేపట్టినాఎప్పుడూ యాదగిరి శ్రీ లక్ష్మీనర్సింహాస్వామిని దర్శనానికి భక్తులకు దూరం చేయలేదు. గర్భాలయ అభివృద్ధి పనులు జరిగేటప్పుడు కూడా యాదాద్రి కొండపైనే బాలాలయాన్ని శాస్త్రోక్తంగా ప్రాణ ప్రతిష్ట చేసి భక్తుల దర్శనానికి ఇబ్బందు లేకుండా



చేశారు. ఎక్కడా లేని వివక్ష ఎములాడలోనే ఎందుకు? ఎక్కడా లేనివిధంగా ఒక్క వేములవాడ లోనే ఇలా ఎందుకు చేస్తున్నారు? భక్తులకు ఎములాడ రాజన్న ఆలయ దర్శన భాగ్యం లేకుండా ఎందుకు నిషేధం విధిస్తున్నారు? రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో కోట్లాది మంది భక్తులు తల్లడిల్లి పోతున్నారు దీపావళి పండుగ తరువాత సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లాలనుకునే ప్రతి ఒక్కరూ తెలంగాణ సహా ఇతర రాష్ట్రాల నుండి సైతం ఎములాడ రాజన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని అమ్మవార్ల బాట పడుతారు. ఇలాంటి సంప్రదాయం.. సంస్కృతి, ఆనవాయితీలు భక్తులకు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును హిందూ సమాజమంతా ముక్తకంఠంతో ఖండింస్తోంది.మళ్లీ చెబుతున్నాం. రాజన్న ఆలయ అభివృద్ధికి బీజేపీ వ్యతిరేకం కానేకాదు. అన్ని ఆలయాల అభివృద్ధి సమయంలో ఏ విధానాలను, సాంప్రదాయాలను అనుసరించారో వాటినే ఇక్కడ కూడా అమలు చేయాలన్నదే భారతీయ జనతా పార్టీ అభిమతం. లేనిపక్షంలో స్థల విశిష్టత పురాణ ఇతిహాస చరిత్రను దృష్టిలో పెట్టుకొని కోట్లాది మంది భక్తుల మనోభావాలకు అనుగునంగా బీజేపీ ఉద్యమిస్తుంది. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. హిందూ సమాజమంతా ఒక్కతాటిపైకి వచ్చి బీజేపీ పోరాటాలకు మనస్ఫూర్తిగా మద్దతివ్వాలని వేములవాడరూరల్ భారతీయ జనతా పార్టీ పక్షాన వేడుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ ఉపాధ్యక్షులు పల్లికొండ నారాయణ కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు నల్ల వెంకటరెడ్డి లక్కం తిరుపతి మారం రాజేందర్ సీనియర్ నాయకులు జంకె మధు ఆవునూరు తిరుపతి బుర్ర వినోద్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులపై చర్య తీసుకోండి.!!

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బండి మల్లయ్య యాదవ్.. మాట్లాడుతూ పంట పొలాలు ఎండి పోవడానికి అలాగే విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోండి గ్రామము మొగ్దుంపూర్, కరీంనగర్ రూరల్ మండలం, గ్రామ శివారులోని పురేణిగుట్ట వ్యవసాయ భూములలో 4 కరెంటు స్థంబాలు మాకు తెలియకుండా అక్రమంగా ఎ.ఇ. వేయించినారు. అవి తీయమనిఎ న్నిసార్లుఎ.ఇ. విన్నవించుకున్నాగాని తీయడం లేదు. అందులో ఒక స్థంభం విరిగిపోయి కరెంటు అంతరాయంతో పాటు పొలంలోకి ట్రాక్టర్లు హార్వెస్టర్స్ రావడంలేదు.కరెంట్ ట్రాన్స్ఫర్మర్ కూడా గత కొద్దిరోజుల క్రితం కాలిపోయింది. ఎ.ఇ. కోరగా విరిగిన స్థంభం తీయకుండా, మరొక స్థంభాన్ని వేసి, లేబర్ అందుబాటులో లేరని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూవెళ్ళిపోయాడు. బావులలో నీరు ఉన్నా గాని, కరెంట్ లేక పంట పొలాలు నీరు లేకుండా ఎండిపోతున్నాయి. మేము అప్పులు చేసుకొని వ్యవసాయం చేసుకుంటున్నాము కావున పంట నష్టము జరిగి మా కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలున్నాయి సంబంధిత కరెంటు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయించి, పంట పొలాల్లో వేసిన కరెంట్ స్థంభాలను తొలగించి, పంట పొలాలను కాపాడాలని కోరుతున్నాము.



# రోడ్డు భద్రత మన అంధరి భాధ్యత

## - భద్రతే ముందు రోడ్లపై పంటలు ఆరబెట్టకండి, ప్రాణాలు రక్షించండి

## - చిన్న నిర్లక్ష్యం పెద్ద విషాదం కావద్దు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర గత సంవత్సరం అక్టోబర్ నెలలో జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మొత్తం 27 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదాల్లో ఎక్కువ భాగం రోడ్లపై మక్కలు, వడ్లు, ఆరబెట్టడం వల్ల జరిగినవని గుర్తించబడింది. రోడ్లపై పంటలు ఆరబెట్టడం వల్ల వాహనాలు జారి అదుపు తప్పడం, రోడ్డు మీద కూర్చున్న రైతులు లేదా పాదచారులు ఢీకొనడం వంటి ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. ఈ నిర్లక్ష్యం కారణంగా ఎన్నో కుటుంబాలు తమ కుటుంబ పెద్ద సభ్యుడిని కోల్పోయి తేరుకోలేని స్తితిలోకి వెళ్తున్నారు.ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ వడ్లు, మక్కలు, జొన్నలు వివిధ రకాల ధాన్యాలు రోడ్లపై ఆరబెట్టకండి. మీ చిన్న నిర్లక్ష్యంతో ఒక నిండు ప్రాణం కోల్పోతుంది. అందరి భద్రత మన చేతుల్లోనే ఉంది. రైతులు వారి ధాన్యాలను వారి పంటపొలం నందు, గ్రామ పంచాయతీలు లేదా రైతు సమితులు కేటాయించిన ప్రత్యేక ప్రదేశాల్లోనే ఆరబెట్టాలని తెలిపారు. రోడ్లపై ఆరబెట్టకూడదని సూచించడంతో పాటు ప్రజల అవఘాహనర్థం రోడ్డు భద్రత పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అని తెలిపారు. రోడ్లపై పంటలు ఆరబెట్టడం చిన్న నిర్లక్ష్యంగా అనిపించినా అది పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని ప్రతి ఒక్కరూ దీనిని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఒక వెలకట్టలేని విలువైన ప్రాణాన్ని రక్షించగలమని ఎస్పీ తెలియజేశారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 90 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వార్తసింహారెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పశు వైద్యశాలలో పశు వైద్యులు అందుబాటులో ఉండట్లేదని ఆందోళన

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

పశువైద్యాధికారులు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నామని పాడిరైతులు ఆందోళన చెందుతున్నారు. పట్టణంలోని పశువైద్యశాల ఎదుట సోమవారం వారు ధర్నాకు దిగారు.ప్రభుత్వ పశు వైద్యశాలలో డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదని పాడి రైతులు ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని పశు వైద్యశాల ఎదుట సోమవారం ఆందోళన చేపట్టారు. వెంటనే పశువైద్యశాలలో డాక్టర్లు అందుబాటులో ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పశు వైద్యశాలలో డాక్టర్లు అందుబాటులో లేక ప్రైవేట్ వైద్యులను సంప్రదించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే ఉచితంగా పంపిణీ చేయాల్సిన మందులను ఆస్పత్రి సిబ్బంది పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ మెడికల్ షాపుల్లో మందులను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదన్నారు. వెంటనే అధికారులు స్పందించి పశు వైద్యశాలలో వైద్యులు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



# భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లను ఆలయ ఈవో తో కలసి పరిశీలించిన ప్రభుత్వ విప్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.. సోమవారం భీమేశ్వర ఆలయంలో తుది దశకు చేరిన ఏర్పాట్లను ఆలయ అధికారులతో కలిసి పరిశీలించారు..వారు మాట్లాడుతూ రాజన్న ఆలయం అభివృద్ధి విస్తరణ చేపడుతున్న నేపథ్యంలో భక్తులకు స్వామి వారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వీలుగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు..రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయ భక్తుల వసతులపై ప్రత్యేక దృష్టి సారించి రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల దృష్ట్య 150 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేపడుతున్నామని అన్నారు ఇప్పటికే వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు సాగుతున్నయని తెలిపారు. విస్తరణ సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అతి ప్రాచీనమైన అత్యంత విశిష్టత కలిగిన భీమేశ్వర ఆలయంలో భక్తుల దర్శనాలు ఆర్జిత సేవలను ఇప్పటికే ప్రారంభం చేసుకోవడం జరిగిందన్నారు రాజన్న ఆలయం బంద్ అనేది ఆ వాస్తవమని ప్రతినిత్యం రాజన్నాలయంలో స్వామివారికి నిత్య పూజలు ఏకాంతంగా జరుగుతాయన్నారు.రాజన్న ఆలయంలో పనులు జరిగే క్రమంలో భీమేశ్వరా లయంలో ప్రత్యేకంగా దర్శనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు భక్తుల విశ్వాసానికి అనుగుణంగా పనిచేస్తాం అన్నారు.వారి వెంట ఈవో రమాదేవి ఈఈ రాజేష్ డిఈ రఘునందన్ ఏఈఓ బ్రాహ్మణ గారి శ్రీనివాస్ ఉమేష్ శర్మ ఆలయ ఇన్చార్జి స్థానాచారి నమిలికొండ ఉమేష్ శర్మ తదితరులు ఉన్నారు.



# శ్రీ పంచముఖి హనుమాన్ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలో. శ్రీ పంచముఖి హనుమాన్ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని తేదీ. 21, అక్టోబర్ 2025 నుండి నెల రోజులు దేవాలయంలో దీపాలంకరణ ఆకాశదీపం మరియు కార్తీక పౌర్ణమి రోజున జ్వాలా తోరణం చేయబడుచున్నది కావున భక్తులందరూ రావాల్సిందిగా కోరుచున్నాము. సోమవారం దేవాలయం కమిటీ మీటింగ్ జరిగిన సందర్భంలో దేవాలయంలోని కమిటీ మీటింగ్లో మున్సిపల్ కమిషనర్ కి నీటి కొరత గురించి మరియు పరిశుభ్రత గురించి ఒక లేఖ రాయడం జరిగింది. అది వారికి సమర్పించడం జరిగినది. మున్సిపల్ కార్యాలయం నుండి సిబ్బందిని పంపించగలరని కోరడమైనది.ఆలయ కమిటీ చైర్మన్ వైద్య కిషన్ రావు ,ఈవో శ్రీధర్ ఆధ్వర్యంలో మరియు కమిటీ డైరెక్టర్స్ గజవాడ శంకరయ్య,దాసోజు బొట్టు శ్రీనివాస్ , కొత్త భీమ్రావు, రెడ్డి గంగమణి, బి. శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎదురుగట్ల అంగన్వాడి కేంద్రంలో పోషణ మాస ఉత్సవాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం ఏదురుగట్ల పోషణమాసం సందర్భంగా సిడిపిఓ సౌందర్య ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రం మరియు ప్రాథమిక పాఠశాల పిల్లలకు " మీరు తినే ఆహారం మరియు పెరుగుదల అంశంపై పోటీ (వ్యాసరచన, క్విజ్) వెట్టడం జరిగింది. ఈ కార్య క్రమంలో సూల్ హెచ్ఎం కృష్ణ ప్రసాద్ రావు అంగన్వాడి టీచర్ జడ విజయ ఆయ స్కూల్ టీచర్లు విద్యార్థులు అంగన్వాడీ పిల్లలు తదితరులు పాల్గొన్నారు







Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# 275 కిలోల గంజాయి స్వాధీనం

## ముగ్గురు నిందితులు అరెస్ట్

## అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలో రూ.13,75,000లు విలువైన 275 కిలోల గంజాయిను చోడవరం పోలీసులు పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సోమవారం మీడియాకు తెలియజేశారు. అనంతరం అనకాపల్లి ఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రావణి, ఎస్పీ తుహిన్ సిన్హా లు మీడియా సమావేశం నిర్వహించారు.పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి:గంజాయితో పట్టుబడిన వారిలో ఏ.ఎస్.ఆర్ జిల్లా ముంచింగి పుట్టు మండలం, తర్లగూడ గ్రామానికి చెందిన (ఏ1) వంతల దేవదాస్ ఒడిశా రాష్ట్రంలోని చిత్రకొండ ప్రాంతం నుండి గంజాయి సమకూర్చాడన్నారు. రాజస్థాన్ జోధ్‌పూర్ కు చెందిన (ఏ 2) చంద్రభాన్ బిష్ణోయ్ గంజాయి అక్రమ రవాణా కు ప్రణాళిక సిద్ధం చేశాడని తెలిపారు. ఈ క్రమంలో వారు బిసోయి మోహన్ బాబు(ఏ4)., బిస్వాయి విజయ్ కుమార్ (ఏ5), వంతల వెంకటరావు (ఏ6) లను పైలట్లుగా ఉపయోగించుకున్నారని తెలుయజేశారు. వంతల దేవదాస్ (ఏ 1) 275 కిలోల గంజాయిని టాటా కర్వ్ (రి.నెం. ఎ పి 40 ఎఫ్.జి 5612) వాహనంలో 8 బాగ్‌లలో ప్యాక్ చేసి, ముంచంగిపుట్టు పాడేరు 12వ మైలు రాయిమీదుగా కోణం మార్గం ద్వారా చోడవరం వైపు తరలిస్తుండగా, ఈ నెల 12 సాయంత్రం సుమారు 4.00 గంటల సమయంలో చోడవరం పోలీసులు పట్టుకున్నారని తెలియజేశారు. ఈ నేపథ్యంలో చోడవరం పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నంబర్ 241/2025 యు/ఎస్ 20(బి) (%ఊఊ%)(సి) సెక్షన్25 అర్/ డబ్ల్యూ/ల 8(సి) ఎన్.డి.పి.ఎస్. యాక్ట్ కింద కేసు నమోదు చేసి, సోమవారం నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు పంపించామని తెలిపారు. ఈ ఆపరేషన్‌ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, సబ్ డివిజన్ డీఎస్పీ శ్రావణి ఆధ్వర్యంలో, చోడవరం సీఐ పీ.అప్పలరాజు, ఎస్ఐలు బి.నాగ




కార్తీక్, బి.జోగారావు పోలీస్ సిబ్బంది, ఆధునిక సాంకేతిక సహకారంతో విజయవంతంగా నిర్వహించారన్నారు. అనంతరం ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ "గంజాయి మరియు ఇతర డ్రగ్స్ కు సంబంధించిన నేరాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని తెలియజేశారు. యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ సరఫరా లేదా వాడకానికి సంబంధించిన ఏ సమాచారం తెలిసినా ప్రజలు పోలీసులకు తెలియజేయాలని అన్నారు. నిందితుల నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు తెలుపు రంగు ప్లాస్టిక్ గొనె మూటల్లో ప్యాక్ చేసిన 275 కిలోల గంజాయి,టాటా కర్వ్ కార్ (రి.నెం. ఏపి 40 ఎఫ్ జి 5612), పల్సర్ బైక్ ( రి.నెం. ఏపీ 31 డి సి 0858), పల్సర్ బైక్ ఏపీ 31 డిసి 3111),సాంసంగ్ ఆండ్రాయిడ్ ఫోల్డింగ్ మొబైల్ ఏ 4,వివో లైట్ బ్లూ ఆండ్రాయిడ్ మొబైల్ (ఏ4)యల్మీ డార్క్ గ్రే ఆండ్రాయిడ్ మొబైల్ (ఏ5) వివో డార్క్ మెటాలిక్ గ్రీన్ ఆండ్రాయిడ్ మొబైల్ (ఏ5) రియల్ మీ లైట్ పర్పుల్ మొబైల్ (ఏ 6)
ఈ సమావేశంలోఎస్పీ తుహిన్ సిన్హా, డీఎస్పీ శ్రావణి, చోడవరం సీఐ పీ.అప్పలరాజు, ఎస్ఐలు నాగ కార్తీక్, జోగారావు, సిబ్బందిని ఎస్పి అభినందించారు.

# పిడుగుపాటుతో వ్యక్తికి గాయాలు

ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి



పిడుగుపాటుకు ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామ రాజు జిల్లాముంచంగిపుట్టు మండలం లోని బూసిపుట్టు పంచాయతీ తోటలమెట్ట గ్రామానికి చెందిన తలబు మోహన్ రావు అనే వ్యక్తి ఆదివారం సాయంత్రం తన గ్రామం నుండి గల్లేలాపుట్టు వెళ్తుండగా మార్గమధ్యంలో పిడుగు పాటుకి గురయ్యాడు . పక్కనే పిడుగు పడడం తో తన జేబులో ఉన్న సెల్ ఫోన్ పగిలి ఒళ్ళంతా గాయల యింది. బాధితుడికి హుటాహుటిన పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అంది స్తున్నారు.

# 46 మంది ఉపాధ్యాయులు నియామకం

ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలో మెగా డీఎస్సీ ద్వారా మండల పరిషత్తు ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో, గిరిజన ప్రాథమిక పాఠ శాల లో 46 మంది ఉపాధ్యాయులు విధుల్లోకి చేరారు.దీనివలన ఉపాధ్యాయులు లేని పాఠశాల లో ఖాళీ పోస్టు లు భర్తీ అయ్యాయి. విధులు సక్రమంగా నిర్వహించలని మండల విద్యాశాఖ అధికారి, కోడా కృష్ణమూర్తి తెలియ వీధుల్లో చేరిన ఉపాధ్యాయులకు సూచించారు.



# వనుగుమ్మ లో ఆది కర్మ యోగి అభియాన్

ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలోని వనుగుమ్మ పంచాయతీ పరిధిలో గల (పి వి టి జి) గ్రామాలకు గత ఐదో తారీకు నుండి ఆది కర్మ యోగి గ్రామసభ సర్పంచ్ స్థానిక ఎంపిటిసి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి.వనుగుమ్మ పంచాయతీలో గల తర్లగూడ,పనస గ్రామంలో ఆది కర్మ యోగి గ్రామసభ ఏర్పాటు చేస్తూ వికేంద్రీ కృత గిరిజన నాయకత్వంలో పాలన పర్యావరణ గ్రామాల్లో గల సమస్యపై చర్చిస్తూ సర్పంచ్ ఎంపీటీసీ ఆధ్వర్యంలో ప్రజాల సమక్షంలో గ్రామ సమస్యలను పంచాయితీ అధికారులు సేకరించబడ్డాయి నిరంతరం ప్రాంత ప్రజాసేవకులైన దేవా నీలకంఠం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మన ప్రాంత అభివృద్ధికై ప్రతి గ్రామాలకు విడతలవారీగా గ్రామ సమస్యలపై ఆది కర్మయోగి అనే ప్రోగ్రాం నిర్వహించబడుతున్నాం బిమన గ్రామ సమస్యలపై నిరంతరం మా వంతు పరిష్కార మార్గానికి కృషి చేస్తాం అని తెలియజేశారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఈ ఆది కర్మ కార్యక్రమం ద్వారా గ్రామాల సమస్య అధిక మంచినీ సిసి రోడ్డు కల్వట్లు డ్రైనేజీ ఉన్నాయి అంటూ ఈ ఆది కర్మ యోగి గ్రామసభ ద్వారా పీఎం జన్మన్ నిధులు కేటాయించి మా ప్రధాన రాకపోకల రహదారి బ్రిడ్జి సమస్యలను పరిష్కరించాలంటూ గ్రామ ప్రజలు స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ పంచాయితీ అధికారి వారులకు తెలియజేస్తూ డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలోవనుగుమ్మ పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్,సచివాలయఇంజనీర్ అసిస్టెంట్ సుధీర్ కుమార్,పీసా కమిటీ సభ్యులుకిలో లక్ష్మణ్ పంచాయతీ వైసిపి కార్యదర్శులు నింది,గోపాల్,శుక్ర,లక్ష్మి నారాయణ,సుబ్బారావు,అర్జున్ ఆశవర్కర్స్ సోనామోని,సుందరి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# దోమల నివారణకు గంబుషియా చేపలు పెంపకం

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

దోమల ద్వారా వచ్చే డెంగ్యూ మలేరియా చికెన్ గునియా వ్యాధులు, జ్వరాలు ప్రబలకుండా దోమల గుడ్లను డింభకాలను దోమ పిల్లలను తినడానికి ప్రభుత్వం గంబుషియా చేప పిల్లలను పెంచే కార్యక్రమాన్ని ప్రారంభించింది. దానిలో భాగంగా చోడవరం మండలంలో గల వివిధ గ్రామాల్లో మీరు నిలవ ఉండే చెరువు లు, బావులు వంటి వాటిల్లో ఈ గంబుషియా పిల్లలను వదులుతున్నారు. చోడవరం కోపరేటివ్ కాలనీలో గల నిల్వమున్న నీటిలో చెరువులను ఈ చేప పేర్లను వదిలిపెట్టారు.ఇవి దోమల గుడ్లను దోమ వాటి పిల్లల్ని ఆహారంగా తీసుకుంటాయి. తద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధులని అరికట్ట వచ్చని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అనకాపల్లి జిల్లా మలేరియా అధికారి సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పీహెచ్సీ సిబ్బంది తెలిపారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ త్రిమూర్తులు ఏఎన్ఎం దేవి ఆశా కార్యకర్తలు ద్వారపు రెడ్డి అరుణ సాయి లక్ష్మీ పాల్గొన్నారు.







# విధుల్లో చేరిన 14 మంది ఉపాధ్యాయులు

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు చీకడ మండలంలో 14 మంది విధుల్లో చేరారు. మండలంలోని ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులలో ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన అభ్యర్థులతో భర్తీ చేసింది. దీంతో మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాలకు నలుగురు ఉపాధ్యాయులు, తురువోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఇరువురు, వరాహపురం ఉన్నత పాఠశాలకు ఒకరు, చీటిగడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఇరువురు, బైలపూడి ఉన్నత పాఠశాలకు ఇరువురు, కందివరం ఉన్నత పాఠశాలకు ఒకరు, అప్పలరాజు పురం ఉన్నత పాఠశాలకు ఒకరు నియమితులు కావడంతో వారు సోమవారం వీధుల్లో చేరారు, ఈ విషయాన్ని మండల విద్యాశాఖ అధికారి 2 బి.వి.రమణ తెలిపారు



# పంచాయితీ సైడ్ కాలువలను పరిశీలించిన ఎమ్మెల్యే రాజు

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

చోడవరం కొత్తూరు పెట్రోల్ బంక్ నుండి జంక్షన్ వరకు సైడ్ కాలవలను ఎమ్మెల్యే ఆదేశాలతో పంచాయతీ తవ్విస్తున్నారు. సైడ్ కాలువలను ఎమ్మెల్యే రాజు సోమవారం పరిశీలించారు. కాలువలు పై మెస్ కలిగిన సిమెంట్ పలకలను ఏర్పాటు చేసుకోవా ల్సిందిగా జంక్షన్లో గల దుకాణదారులకు తెలియజేశారు. చోడవరం మేజర్ పంచా యతీలో సైడ్ కాలువలు ఏర్పాటు చేసిన తర్వాత వాటిపై ఎటువంటి దుకాణాలు ఆక్రమణలు చేయకూడదని పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఎమ్మెల్యే లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే వెంట శివాలయం చైర్మన్ గూనూరు సురేష్ పాల్గొన్నారు



# ప్రపంచానికే అహింసా మార్గాన్ని చూపిన గొప్ప వ్యక్తి మహాత్ముడు

మార్కాపురం అక్టోబర్ 13 నీలగిరి వార్తా ప్రతినిధి.

మార్కాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం, మార్కాపురం నందు అవొపా ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని జరిగిన వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అవొపా అధ్యక్షులు చీదెళ్ళ లక్ష్మణరావు మాట్లాడుతూ సత్యం, శాంతి, అహింస మార్గాలను అవలంబించి భారతదేశానికిస్వాతంత్రంతీసుకొచ్చిన మహాత్ముడు ప్రపంచానికే ఆదర్శనీయంమరియు ఆయన రాసిన సత్యశోధనలు ఎన్నో విషయాలు తెలుపుతుందని వాటిలో కొన్ని నా విద్యార్థులు అలవర్చుకొని జీవితంలో ఉన్నతి సాధించాలని తెలియజేశారుముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర ఆవోప జనరల్ సెక్రెటరీ శ్రీ రాచపూడి సుబ్బారావు గారు మాట్లాడుతూ విద్య, వైద్యం, సేవ వంటి కార్యక్రమాలతో రాష్ట్ర అవొపా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, అదేవిధంగా మార్కాపురం శాఖ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తుందని తెలియజేశారు వ్యాసరచన పోటీల సీనియర్ విభాగము లో ఫస్ట్ ప్రైజ్ కే మేఘనా రెడ్డి ,వివేకానంద., సెకండ్ ప్రైజ్ ఎస్ కే సంషీర్జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్., మరియొక సెకండ్ ప్రైజ్ సిహెచ్ శ్రీదివ్య, జడ్పీహెచ్ఎస్ చిన్నారెడ్డి పల్లి., థర్డ్ ప్రైస్ వి కార్తికేయ వైష్ణవి ఓం సాయి వికాస్ విద్యానికేతన్ మరియు 10 కన్సోలేషన్ ప్రైజులు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జూనియర్ విభాగము నందు ఫస్ట్ ప్రైజ్ డి సమీరా వివేకానంద., సెకండ్ ప్రైజ్ టి డిలియా కమల కాన్సెప్ట్ స్కూల్., థర్డ్ ప్రైజ్ వి సాహితీ జడ్.పి.హెచ్.ఎస్ పెద్దారవీడు మరియు 10 కన్సోలేషన్ ప్రైజులు కూడా ఇవ్వడం జరిగింది. మార్కాపురం, పెద్దారవీడు మరియు తర్లపాడు మండలాల నుండి 200 మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# కల్తీ మద్యంపై వైసీపీ పోరు

## చోడవరం సర్కిల్ ఎక్సైజ్ కార్యాలయం ముట్టడి

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి



కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్న కల్తీ మద్యం అరికట్టాలని డిమాండ్ చేస్తూ మాజీమంత్రి నియోజకవర్గ ఇన్చార్జి గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో వైసిపి అధిష్టానం ఆదేశాలు మేరకు సోమవారం చోడవరం సర్కిల్ ఎక్సైజ్ కార్యాలయం వద్ద స్థానిక వైసీపీ శ్రేణులు శాంతియుత నిరసనలు చేపట్టారు. అనంతరం సర్కిల్ ఎక్సైజ్ సీ.ఐ కె. పాపు నాయుడుకు కల్తీ మద్యం నిరోధించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనం తరం మాజీ మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ మాజీ సి.ఎం. జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టా త్మకంగా చేపట్టినటువంటి కల్తీ మద్యపానంపై పోరుకు పిలుపునివ్వగా రాష్ట్రంలో గల అన్ని ఎక్సైజ్ కార్యాలయాలు శాంతియుత ధర్నాలు చేపట్టామన్నారు. అపసవ్య మద్యం విధానాలు, కల్తీ మద్యం తో కోట్లు గడిస్తున్న కూటమి నాయకులను తక్షణమే భర్త రఫ్ చేయాలని కోరారు కల్తీ మద్యంతో సామా న్యులతో సామాన్యుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ మంత్రివర్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు అమర్నాథ్ సారధ్యంలో చోడవరం మండల, పట్టణ నాయకులు కల్తీ మద్యానికి వ్యతిరేకంగా ర్యాలీ చేపట్టారు. అధికార కూటమి ప్రభుత్వం చేసినటువంటి అక్రమ మద్య నిలువలు, బెల్ట్ షాపులు, కల్తీ మద్యంపై ఫిర్యాదు చేశారు. అనంతరం పార్టీ నూతన కార్యాలయం స్తల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏడువాక సత్యారావు, వేంపలి ఆనంద్, ఎంపీపీ గాడి కాసమ్మ, బగ్గు శ్యామల, దంతులూరి దిలీప్ కుమార్, బొడ్డు శ్రీరామ మూర్తి, ఓరుగంటి నెహ్రూ బాబు, పుల్లేటి వెంకటేష్, పట్టణ అధ్యక్షులు దేవరపల్లి వీర వెంకట సత్యనారాయణ (సత్య), సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వైసిపి అభిమానులు పాల్గొన్నారు.